బాపాలాల్ అండ్ కో.,

వజ్రములు, ఆభరణములు, బంగారు, వెండి

సామానులకు నమ్మకమైన స్థలము.

రామలోటి బిల్డింగ్సు, - రత్నబజార్, పి. టి. మద్రాసు.

Reg. No. 1118. 316017 విడి త్రిక అణాన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA, MADRAS WEDNESDAY 22.3-1941 No 296

ఏమి చేయటానికి తోచడం లేదు.....!



వినిట్సా: నాజీలు ఖాళీచేశారు

బెస్సరేబియాలో సోవియట్ సేనల ప్రవేశము

మాస్కో, మార్చి 20: వినిట్సాను రష్యనులు ఆక్రమించినట్లు యీ రాత్రి వెలువడిన మార్షలు స్టాలిన్ ఉత్తరవు ప్రకటించుచున్నది. ఆ పట్టణాన్ని నాజీలు ఖాళీచేసినట్లు నేటి జర్మనుప్రకటన తెలియజేసింది.

రష్యనులు చెర్వోనో - ఆర్మీస్కు, రాజ్జివిలోలను, మొగిలేవు- సాడోవ్స్కులను కూడా స్వాధీనపరుచుకొన్నారని మరో ప్రకటన దెలుపుచున్నది.



యుక్రేనులో మధ్య బుగ్ నది నీస్టరునదుల ప్రాంతమున జర్మను ప్రతిఘటన వత్తిడి ఎక్కువైనదని కూడా తెలుపబడుచున్నది.

క్కిరింకాకు 20 మైళ్లు యీశాన్యముగా కీవునుండి రుమేనియాకు పోయే రైలుమార్గమున గల ముఖ్యమగు యీ విన్నిట్సా రైల్వే జంక్షనును మూడునైపులలో రష్యను లనేక రోజులనుండి చుట్టుముట్టి పోరాడుచుండిరి. రష్యనులు తమను పూర్తిగా చుట్టివేస్తారేమో అనుభయం గలిగి జర్మనులు విన్నిట్సాను ఖాళీచేశారు. ఈ జంక్షను బుగ్ నది ఉభయ పార్శ్వములలో కలదు. ఈ పట్టణము జర్మనులకు యింతవరకు బలమైన ఆయువుపట్టు శిబిరమై యుండెను.

రష్యనుసేనలు నీస్టరునదిని దాటి బెస్సరేబియాలో నది తూర్పుగట్టున సారోకా అను పట్టణమును పట్టుకొనిరి.

గత 24 గంటలలో రష్యను సేనలు రుమేనియా జెకోస్లావకియా, హంగరీ సరిహద్దులకు అతిసమీపంలోకివచ్చెను. (రాయిటర్)

హిట్లరు సంధిసూచనలు చేసినమాట వట్టిది

జర్మను ప్రకటన

బెర్లిను, మార్చి 20:

హిట్లరు సంధి సూచనలు చేసినమాట వట్టిదని జర్మను విదేశాంగ కార్యాలయోద్యోగి చెప్పినట్లు జర్మను వార్తాసంఘం ప్రకటించింది. "ఇకముందు కూడా ఇల్లా పుట్టించే పుకారులు ఎంతమాత్రం నమ్మదగినవి గావని తెలపడమైనది."

యుద్ధపు విమానదాడి

ఫ్రాన్సులో శత్రులక్ష్యాలపై బాంబులు

లండను, మార్చి 19:—

బ్రిటిషు అమెరికను విమానాలు, ఉత్తర ఫ్రాన్సులోని శత్రులక్ష్యాలను, జర్మనీ నైరుతి ప్రాంతములందలి శత్రుస్థావరములను బాంబుచేసెను. (రాయిటరు)

బ్రిటనుపై శత్రు విమానదాడి

లండను, మార్చి 20:

బ్రిటనుపై ఆదివారం జరిగిన శత్రుదాడి ఫలితంగా మొత్తం 7 శత్రువిమానాలు నాశనమైనట్లు తెలస్తోంది.

డోవరు ప్రాంతమున బారు ఫిరంగుల కాల్పులు

లండను, మార్చి 21:—

డోవరు జలసంధిమీదుగా యీరాత్రి 9 నుండి 11 గంటలమధ్య కాలంలో ఇంగ్లాండు దక్షిణ కోస్తాలోని బారుఫిరంగులు జర్మను నావలపై ప్రేల్చబడెను. ఇంతటి భీకరమైన కాల్పులు యిటీవల కొంతకాలంగా జరిగియుండలేదు. (రాయిటరు)

జర్మనీకి కాలనీలు తిరిగి ఇవ్వబడునా?

ఏదేశం ఈసూచన ఆమోదింపదని స్మట్సు ప్రకటన

కేపుటవును, మార్చి 20:

నేటిదినం దక్షిణాఫ్రికా పార్లమెంటు సభలో విదేశాంగ వ్యవహారములపై జరిగిన చర్చ సందర్భమున జెనరలు స్మట్సుగారు పన్యసించుచు ఇట్లు చెప్పిరి:—కడచిన యుద్ధానంతరం జరిగిన తప్పులు ఈ పర్యాయం శాంతి ఏర్పడిన పిమ్మట జరుగవనియు, యుద్ధంలో అపజయము గాంచిన రాజ్యములు యథాప్రకారం జీవించుటకు తగు వసతులు కలుగజేయబడునని యీ తలచుచున్నాను. అట్లాంటికు చార్టరు ననుసరించి ప్రతి దేశమునకు అవసరమగు ముడిపదార్థములు ఆ దేశమునకు లభింపచేయుటకై తగు సౌకర్యము లొదగబడవలెననియు ఈ విషయమున జయించిన రాజ్యములకు అపజయము గాంచిన రాజ్యములకు ఏవక్షత చూపకూడదని డా॥ మలానుగారు సూచించిన అభిప్రాయములతో నేను ఏకీభవించుచున్నాను. యుద్ధానంతరం వర్తక వాణిజ్యములపై నిషేధం, యింత కూడదని అట్లాంటికు చార్టరునందే సూచింపబడినది. కావున వర్తకము సాగించుకొనుటకు, తమకు అవసరమగు ముడిపదార్థములు పొందుటకు శత్రు దేశములకుకూడ పూర్తి అవకాశముండును. యుద్ధానంతరం జర్మని కాలనీలను తిరిగి జర్మనీకి ఇవ్వవలెనని డాక్టరు మలానుగారి అభిలాషకాని నేను ఈ సూచనను అంగీకరింపజాలను. ఏ దేశంకూడ ఈ సూచనను అంగీకరించునని నేను పలవను.

అట్లాంటికు చార్టరు అమెరికా దేశములో సృష్టింపబడినదనియు అమెరికావారు వర్తకరక్షణకై మరి ఏ ఇతర దేశములవారు విధింపనంత ఎక్కువ సుంకములను విధించుచున్నారను విషయం మరువకూడదు. దేశపరిశ్రమల రక్షణకై ఇట్టి విధానాన్ని అవలంబించుట తప్పుకూడ కాదు. దక్షిణాఫ్రికా ప్రభుత్వమువారు దేశపరిశ్రమల రక్షణకు దిగుమతి సుంకములను విధించుచున్నారు. దక్షిణాఫ్రికా ఆర్థికాభివృద్ధికి, యుద్ధానంతరం నిరుద్యోగ సమస్య ఏర్పడకుండుటకు ఇట్టి రక్షణవిధానం అవసరము. హాలండులో కొంతభాగమును ఆక్రమించుకొను విషయమై రష్యాప్రభుత్వం తెలిపిన ఉద్దేశంగూర్చి డాక్టరు మలాన్ గారు ప్రస్తావించిరిగాని హాలండులో సగభాగమును బాల్టిక్ రాజ్యాలను పూర్తిగను రష్యాకు జర్మనీ ఒకప్పుడు దానమొసగిన విషయము వారు మరచినట్లున్నది."

భారతదేశము: అట్లాంటిక్ ప్రణాళిక

లండన్ 'టైమ్స్' పత్రిక వ్యాఖ్యానము

లండను, మార్చి 20:

అట్లాంటికు చార్టరు ననుసరించి భారతదేశమున కేర్పడగల హోదాగూర్చి లండను టైమ్సుపత్రిక ఈ క్రిందిప్రధాన వ్యాసం ప్రకటించినది:—ప్రజాసామాన్యంలో కొరతలకు అవకాశంలేని స్వాతంత్ర్యం, భయమునకు ఆస్పదం లేని స్వాతంత్ర్యం లభ్యమగుటకు తగువిధానం అవలంబించడం అట్లాంటికు ప్రణాళికను ఆచరణలో పెట్టు విషయమున ముఖ్యాంశమైయున్నది. ఈ ప్రణాళిక నిర్వర్తింపబడిన కొత్తలో భారతదేశమునకు ఈ ప్రకాళిక అనువర్తింపదని చర్చిలుగారు గావించిన ప్రకటన పలువురను ఆందోళన పరచినది. ఈ ప్రణాళిక ననుసరించి వెంటనే బ్రిటిషువారు భారతదేశము వదలిపోవలసిన అవసరలేదని వారు స్పష్టపరుపనుద్దేశించిరి. జర్మని తూర్పుపరిహద్దు రాజ్యముల విషయమున ఈ ప్రణాళిక అమలు జరుపుటమగూర్చి కొంత వివాదం వ్యాపించుచున్నది. దేశరక్షణకు వ్యతిరేకముగనుండు జాతిభేదములకు సరిహద్దులు నిర్ణయమున ప్రాధాన్యమునగకూడదని కొందరి వాదమైయున్నది. ఈ విషయమున పరిహారములనిచ్చు విధానము సూచింపబడినది ఇట్టి భిన్నదృక్పథము లేర్పడినప్పుడు వాటిని సమన్వయ మొనర్చుట భావ్యము. ఆచరణానుయోగ్యముకాదని అట్లాంటికు ప్రణాళిక యంగు నిర్వచింపబడిన స్వయంనిర్ణయ సూత్రములను విడనాడుట అనుచితమగును. అదే విధంగ ఆర్థిక సైనిక రక్షణకు భిన్నమగు విధముగ పరిణమించునని తెలిసినను ఈప్రణాళిక యందలి సూత్రములనే అమలుజరుపుట అవివేకమగును.

ఏనుగు కుర్రవాణ్ణి చంపివేసింది

లాహోరు, మార్చి 19:

ఈ వూరికి కొత్తగా ఒక సర్కసు వచ్చింది. పుర్రవాళ్లనేకమంది ఆ సర్కసుతో వచ్చిన ఏనుగలను చూడటానికి వెళ్లారు. రోడ్డు ప్రక్కగా కట్టివేసిన ఒక ఏనుగ 12 సం॥ వయస్సుగల ఒక కుర్రవానిని తొండంతో పట్టుకొని నలిపివేసింది. వెంటనే పిల్లవాడి ప్రాణంపోయింది. ఆ బాలుడి శవాన్ని శవపరీక్షకై సివిల్ ఆస్పత్రికి తీసుకొనిపోయినారు.

వెసూవియస్ అగ్నిపర్వతము



మిత్రమండలి ఆక్రమణానంతరం నేపిల్సురేవు. సముద్రంమీదుగా దర్శించుచూవున్న పర్వతమే వెసూవియస్. గత రెండు రోజులుగా అగ్నిగ్రక్కుతూ వుంది. పరిసర గ్రామాలను ఖాళీచేయవానికి ఏర్పాట్లుచేస్తున్నారు.

రష్యా షరతులను ఫిన్లాండు అంగీకరింపజాలదు

లండను, మార్చి 21:

రష్యా ప్రభుత్వము వారు కొత్తగ సూచించిన సంధి షరతులను ఫిన్లాండు ప్రభుత్వమువారు అంగీకరింపజాలరని నేటి దినం ఉదయం ఫిన్నిస్ రేడియో ద్వారా ఒక ప్రకటన గావింపబడినది.

వెసూవియస్ వలన 3 గ్రామాలకు ప్రమాదం

నేపిల్స్, మార్చి 20:

వెసూవియస్ నుండి బయలుదేరిన అగ్నిప్రవాహం ఆగేట్లు గాని తగ్గేట్లుగాని కనిపించడంలేదు. ఈ ప్రవాహం పెద్దదైన కొద్దీ దాని దారిలోవున్న గ్రామాల ప్రజలను వేరే చోటుకు తీసుకుపోవటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికి అడవులకు తీవ్రనష్టం కలిగినా పంటలకుగాని ఇండ్లకు యెట్టి నష్టమూ వాటిల్లలేదని నేపిల్సు రాష్ట్రంలోని మిత్ర కమిషనరు చెప్పారు.

ఇవాళరాత్రి ప్రవాహంవల్ల వెసూవియస్ వుత్తరదిశకు ప్రమాదంగచ్చేట్లుంది. శాన్ సెబాస్టియానో, మస్సోడి సోమీ గ్రామాలకుముందు సుప్పకలుగుతుంది. అర్ధరాత్రి వేళనే గ్రామవాసులను తప్పించవలసివుంది. తెల్లవారే టప్పటికి సెబాస్టియానో గ్రామం తుడిచిపెట్టుకు పోవచ్చునని కడపటి వార్తలు సూచిస్తున్నాయి. పర్వత ఉత్తర దిశనున్నవారు అప్పుడే తమ నివాసాలను మార్చుకున్నారు.

వెసూవియస్ అగ్నిప్రవాహం నేపిల్సు ముఖంగా గృహోపకరణాలతో సహా పోతోంది. నిముషానికి 12 ఆ॥ చా॥న గం॥కు ఒక ఫర్లాంగు చా॥న దీనివేగం కనిపిస్తోంది. ప్రమాద ప్రాంతాల్లో ప్రజలకు సర్వసహాయాలు చెయ్యటానికొక ఉపసంఘం నియమింపబడింది. సాయంత్రమయ్యేసరికే పై రెండుగ్రామాల ప్రజలు 5 వేల మంది పైగా సురక్షిత ప్రదేశాలకు దేరవేయబడ్డారు.

హంగరీ: జర్మన్ ఆక్రమణ

లండన్, మార్చి 20: హంగరీని సంపూర్ణంగా జర్మను సేనలు ఆక్రమించిన వని రాత్రి ప్రొద్దుపోయి వచ్చినవార్తల ద్వారా తెలియవచ్చింది.

టర్కీ వార్తా సంస్థ బుకారెస్టు విలేఖరి మొదట ఈ సంగతి వెల్లడి చేశాడు. లండనులో దీనిని కొంతవరకు విశ్వసిస్తున్నారని రాయిటర్ విదేశాంగవ్యవహార విలేఖరి తెలుపుకున్నాడు.

స్వీడనులోని హంగరీ రాయబార కార్యాలయానికి హంగరీ రేడియోకు వర్తమానం మధ్య వర్తమానం ఏమీ ఆదివారం రాత్రి నుంచీ అందడం లేదు.

హిట్లర్ ఆహ్వానంపై ఆయనను దర్శించడానికి సైనిక కేంద్రానికి అడ్మిరల్ హార్థు వెళ్ళివుండినపుడు ఆక్రమణ జరిగిందని బుకారెస్టు విలేఖరి వార్త. రష్యనుసేనా వాహినిని అడ్డుకోడానికి మరింత సహాయాన్ని హంగరీచేయవలెనని హార్థిని కోరుటకై హిట్లరు ఆయనను పిలిపించెనని అంటున్నారు.

అసలీరోజున హంగరీ దేశభక్తాగ్రేసరు ఢగు కాసత్ వీర్ స్మరణకు సంబంధించి హంగరీ ప్రధానమంత్రి ప్రసంగించవలసి వున్నది

హంగేరిమంత్రులు ఖైదీలుగనున్నారు

స్టాకహోం, మార్చి 21:—

హంగేరి రీజెంటు అడ్మిరలు డొరతిగారు హంగేరి విదేశాంగశాఖ యుద్ధశాఖమంత్రులు ప్రధాన సైనికాధికారి జర్మనుల చేతులలో ఖైదీలుగ నున్నారనువార్తను ఇచ్చుటనన్న హంగేరివర్గములలో గృహపడినది.

ఐరోపాదండయాత్రకు బ్రిటన్‌లో విపులసన్నాహం

కోస్తాప్రాంతాల ప్రజాసంచార నిషేధం

సర్ జేమ్స్ గ్రిగ్ ప్రకటన

లండను, మార్చి 20:—

బ్రిటనులోని 6 వేల చ॥మైళ్ల కోస్తాలో యుద్ధకారణాల వల్ల ప్రజాసంచారం నిషేధింపబడిందని యుద్ధకార్యదర్శి సర్ జేమ్స్ గ్రిగ్ ఇవాళ చెప్పాడు.

ఐరోపా ఖండంపై దండయాత్రకుగాను ఈవర్షం వైకొనబడిందనీ, ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమలునకు వస్తుందనీ గూడా చెప్పాడు. ఇంతకు పూర్వం విర్లండుకు రాకపోకలను నిషేధించారు. యుద్ధచర్యలకు అవసరమైతే ప్రయాణీకుల రైలుబండ్లు గూడా ఆపుచేస్తామని ఇదివరకే ప్రకటించారు. ఇవాళ నిషేధం 600 మైళ్లే పొడుగు తీరానికి వర్తిస్తుంది. పదిమైళ్ల లోతు గూడా వుంది. ఈ ప్రదేశంలో ప్రజలకు ప్రవేశంలేదు. తూర్పుతీరాన ఉత్తరకొన ఫర్తు ఆఫ్ పోర్తు మొదలుకొని దక్షిణంగా ఈ హద్దు ఏర్పరుపబడింది. ఫర్తు ఆఫ్ పోర్తు ఉత్తర సముద్రప్రాంతాలు డెన్మార్కుకు ఎదురుగా వుంది. మిగతా భాగాలు బెల్జియం హాలండు ఫ్రాన్సుకోస్తాలకు ఎదురుగా నున్నవి. శాశ్వత నివాసులైనవారి నిషేధం వర్తించదు. క్రొత్తగా ప్రవేశించేవారికే వర్తించును. ప్రవేశించదలచేవారు తమ కారణాలు తెలపాలి. దుర్బిణియంత్రాలు, దూరగ్రాహ్య యంత్రాలు ఆ ప్రాంతాలవారు ఉపయోగించరాదు

జెనరలు స్మట్సుగారికి ప్రత్యుత్తరంగ డాక్టరు మాలనుగారిట్లు చెప్పిరి:—

అట్లాంటికు చార్టరులో పైన నేను వివరించిన క్లాజు శత్రురాజ్యములకు అవర్తించునా అని నేను అడిగిన సూటిప్రశ్నకు స్మట్సుగారు సరియగు జవాబు ఇవ్వలేదు. ఈ చార్టరువల్ల జర్మనీకి లాభము కలుగనట్లుచేయ ఆపోజిషను వర్గమువారు ప్రయత్నించుచున్నారను ఆరోపణ నిరాధారమైనది. యుద్ధానంతరం జర్మనీ కాలనీలు జర్మనీకి తిరిగి ఇవ్వకున్న ముడిపదార్థముల కొరకు విషయమున జర్మనీకి కష్టములు ఏర్పడును. ఆ విధంగ అట్లాంటికుచార్టరులో ఇందుకు సంబంధించిన అభయం నిరుపయోగమైనదగును."

యూదులయెడల రూజువెల్టు అభిమానము

జమైతుల్ ఉలేమావారి నిరసన

బొంబాయి, మార్చి 20:

యూదులయెడల ప్రెసిడెంటు రూజువెల్టు చూపుచున్న అభిమానమును నిరసించుచు బొంబాయి జమైతుల్ ఉలేమావారు ప్రెసిడెంటు రూజువెల్టుకును, ఆంగ్ల ప్రధాని చర్చిలుగారికిని, వారెలుప్రభువులకును తంతి వార్తలు పంపిరి. 1914 సం॥ ఏప్రిలునుండి యుపాలస్తీనాలోనికి యూదులవలస నాపెడమని బ్రిటిషువారు గావించిన వాగ్దానమును చెల్లింపవలెననియు వెంటనే అరబ్బీ జాతీయప్రభుత్వ మేర్పరుపవలెననియుతంతి వార్తలలో జమైతుల్ ఉలేమావారు కోరుచున్నారు. అ. ప్రె.

కాసినో: నాజీ విజృంభణము

శత్రుసైనికదళముల సంఖ్యలో వృద్ధి

లండను, మార్చి 20: కాసినోలో శత్రువు తన వశమందున్న స్థానాలను కొత్తసేనలతో బలపరుచుకో గలిగెననిన్నీ ఒక చిన్నకొండ ప్రదేశమును వారు తిరిగి పట్టుకొన్నారనిన్నీ నేటి మిత్ర కార్యాలయ ప్రకటన దెలుపుచున్నది.

ఈ పట్టణములోను మొనాస్టరికి దిగువగా కొండ ప్రదేశములోనూ యింకా భీకరపోరాటం సాగుచున్నది. పోరాటంలో అఖరు ఘడియలు సమీపించెనని అనవచ్చు. జర్మనులు అడుగడుగునకూ నిలిచి నిలిచి పోరుతూ ఉన్నప్పటికి మిత్రవిజయం త్వరలోనే సాధ్యపడగలదని ఆశింపబడుచున్నది.

కాసినోలో 10 లో తొమ్మిదిపాళ్ళు మిత్రవశమైనన్నదని అనవచ్చు. అయినప్పటికీ పోరాటము గెలిచినట్లుకాదు. శత్రుసేనలు భూగర్భమునుండే సహాలను సమర్థతతో ఉపయోగించుకొంటూ ఎక్కడబట్టినా అక్కడ నిరీక్షింపని స్థలాలలో ఎదురుపడి పోరునొనగుచున్నవి. ప్రధాన పంచమసేన రంగంలోను సముద్రాగ్రమునను అష్టమసేన రంగమందును స్థానిక సంఘర్షణలు జరిగెను.

పర్దివాలాకేసులో లాహోరు హైకోర్టు తీర్పు

పోలీసు ఉద్యోగులపై ఖర్చులకు ఉత్తర్వు

లాహోరు, మార్చి 21:—

పోలీసు వుద్యోగులపై బొంబాయి బారిష్టరు పర్దివాలా తెచ్చిన కోర్టుధిక్కార నేరంలో ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ అబ్దుల్ రషీద్, న్యా॥ సర్ అబ్దుల్ రహ్మాన్ గారలు ఇవాళ తీర్పునిచ్చారు.

ఇ. డబ్ల్యు. సి. వాస్ గారు పంజాబ్ సి. ఐ. డి. శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు, డబ్ల్యు. డి. రాబిన్ సన్ గారు పోలీసు సూపరింటెండెంటు జెగ్ గారు సి. ఐ. డి. సబ్ పోలీసు సబ్ ఇన్స్పెక్టరు.

పిటిషనరు పట్టుబడక పోవటంవల్ల న్యాయమూర్తులు వాస్ గారిపై పిటిషనును కొట్టివేశారు. మిగతా ఇద్దరూగూడా తీవ్ర కోర్టు ధిక్కార నేరం చెయ్యలేదనే కారణాన వారిపట్ల గూడా పిటిషను విఫలమైందన్నారు. అయినా రాబిన్ సన్, జెగ్ గారలు టెక్నికల్‌గ కోర్టు ధిక్కారనేరం చేశారని అభిప్రాయపడి ఒకరు రు 100, రెండోవారు రూ 50/- పర్దివాలా ఖర్చుల క్రింద ఇచ్చుకోవాలన్నారు.

9 తాలూకాలలో వంగపంట నాశనం

కాకినాడ, మార్చి 20:

తూర్పుగోదావరిజిల్లాసంఘ కార్యదర్శి యిలా వ్రాస్తున్నారు:—

ఈ జిల్లాలో 9 తాలూకాలందు వంగ చెట్లు సీనువంగచెట్లను పెకిలించేమని ప్రభుత్వంవారు గావించిన తీర్పును రద్దుచేసుకోవలసిందిగా జిల్లాసంఘంవారు కోరుచున్నారు. చీడపురుగు జాడ్యం పోగొట్టుటకు జిల్లాలో ముఖ్యమగు తూరగాయలపంట నాశనంచేస్తే ప్రజలందరికి కష్టంగా నుండునని ప్రభుత్వంవారికి తెలిపిరి.

శ్రీమతి సరోజినీదేవితో శాసనసభ్యుల సంప్రదింపులు

న్యూఢిల్లీ, మార్చి 20:

నేడు రెయిజాడాహోస్పరాజ్ గారొసంగిన టేపార్టీలో కేంద్రశాసనసభయందలి కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి సరోజినీ నాయుడుగారిని కలిసికొని ఎసెంబ్లీ సమావేశములో కాంగ్రెస్ పక్షసభ్యులు పాల్గొనాను విషయమై ఇష్టాగోష్ఠిగా మాట్లాడిరి. అ. ప్రె.

S. S. S.

జ్ఞానం ఒక చిలిపిఆట!

మీడబ్బు విలువకంటె తక్కువదాన్ని కొనడం

అంతరంటె చిలిపిపని!

ఈ రెండు తప్పులును

చేయకుండా వుండటానికి

మీకు మిగిలిన డబ్బుతో

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు కొనండి.

AAS S. S. S. 17

నోటీసులు

పవరు ఆఫ్ యెటార్నీ రద్దు

రాజమహేంద్రవరం గ్రామ కాపు రస్తులున్న, గూంతకెరి పరశింహాచార్యులు గారి కుమార్డున్ను అయ్యి సత్యాధిరావు గారు, నా వల్ల 25-7-1942 తేదీని పుచ్చుకున్న సర్వ ముక్తియారు నామా-General power of attorney యీరుపూలయుగా రద్దు పర్చబడినది. సదరు సత్యాధీరావు గారికి నా తాలూకు రహితులు శిస్తులు వగైరాలు చెల్లించగూడదు. నా తాలూక ఆస్తులు గురించి వారివల్ల యెట్టి లిఖితములు ఎవరూ వ్రాయించుకోగూడదు. వారు నన్ను దగాచేసి, నాకు చాలా నష్టము కలిగించిరి.

యాతగిరి రాంబాయమ్మ వ్రాలు,
కణంకోట, 5-3-1944

కర్నూలు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 55/44 I. A. 218/44.

వాది:—సయ్యదు యిదురుసుబాషా తనకు గానున్ను, శోత్రియం రాజాగ్రామ యినాందార్ల పరంగానున్ను.

ప్రతివాద్లు:—సి. అబ్దుల్ సత్తారు వగైరా.

ప్రతివాది తనకుగానున్ను శోత్రియ రాజాగ్రామం యినాందార్ల పరంగానున్ను యీ దావాను దాఖలుచేసుకోవలసినదిగా కోరి పై అర్జీ దాఖలుచేసివున్నాడు. గనుక ఆక్షేపణవున్నవారు 30-3-44 తేదీ పగలు 10 గంటలకు హాజరై తెలుపుకోవలెను.

కర్నూలు, 22-3-44. | ఆర్. లోకా రామారావు, వాది వకీలు.

ఇండియా యునైటెడ్ మిల్సు, లిమిటెడ్.

ఇండియా యునైటెడ్ మిల్సు

లిమిటెడ్ వాటాదారుల యిరవైనాల్గవ ఆర్డినరీ జనరల్ మీటింగు బొంబాయి, బెలార్డు యెస్టేటు, డాగాల్ రోడ్, యి. డి. సాసూన్ బిల్డింగులోనున్న కంపెనీ రిజిష్టర్డు ఆఫీసునందు 1944 సం॥రము ఏప్రిల్ 21-వ తేదీ శుక్రవారము సా॥ 4 గం॥లకు (స్ట్రాండర్డ్ టైం) దిగువ కార్యక్రమము నెరవేర్చుటకు జరుగును.

(1) 1943 సం॥రము డిశంబరు 31 వరకు డైరెక్టర్ల నివేదికయున్ను, ఆడిట్ కాబడిన లెక్కలపట్టుమెంటున్ను తీసికొని ఆమోదించుట.

(2) ఆర్డినరీ, డెఫర్డు షేర్లకు, డివిడెండు బోనసు డిక్లేరుచేయుట.

(3) రొటేషన్ ప్రకారము విరమించుచు తిరిగి యెన్నుకొనబడుటకు అర్హులై యున్నవారిస్థానే యిద్దరు డైరెక్టర్లను యెన్నుకొనుట.

(4) కంపెనీవారి ఆర్టికిల్సు ఆఫ్ అసోసియేషన్‌లోని 92-వ ఆర్టికిల్ ప్రకారము జనరల్ మీటింగువరకు పదవులలోనుండి తిరిగి ఎన్నుకొనబడుటకు అర్హులై యున్నవారిస్థానే డైరెక్టర్లను యెన్నుకొనుట.

(5) ఈ సంవత్సరమునకు ఆడిటర్లను ఎన్నుకొని వారి వరుమానమును నిర్ణయించుట.

1944 సం॥రము మార్చి 31-వ తేదీ శుక్రవారము మొదలు 1944 సం॥రం ఏప్రిల్ 26-వ తేదీ బుధవారమువరకు, రెండురోజులు సహకంపెనీ ట్రాన్సఫరు పుస్తకములు మూయబడును.

బోర్డువారి అనుమతిని,
AGARWAL & CO,
Agents

బొంబాయి, 14-3-1944.

నోటు:—జనరల్ మీటింగులో డివిడెండు, బోనసు మంజూరుకాబడినయెడల, సదరు మొత్తములు, 1944 మార్చి 31-వ తేదీనాటికి పంపిణీ రిజిష్టరులో పేర్లు నమోదుకాబడియున్న వాటాదారులకు 1944 సంవత్సరము మే 15-వ తేదీ సోమవారమునుండి యివ్వబడును. అట్టి వాటాదారుల రిజిష్టర్డు అడ్రెసులకు డివిడెండు వారంట్లు పోస్టులో పంపబడును.

వేలము నోటీసులు

విశాఖపట్నం యెస్టేటులో చేర్చిన చోడవరం-ఎలాణా యిలాకా దాట్లవలస, సంతపాలెం, వంకటపతిరాజుపేట, చెంద్రయ్యపేట, అగ్లీదేవరాపల్లి, రైవాడ మొదలగు గ్రామాదులతాలూకు బంజరు భూములు సుమారు య. 1,411-0 సెంట్లు విస్తీర్ణములవున్ని, చోడవరం జిల్లాణా యిలాకా రాయపురాజుపేట, సీమవాపల్లి, సుద్దేపు, పట్టబంధ, గాంపు, పోతేపల్లి మొదలగు గ్రామాదులుతాలూకు బంజరుభూములు సుమారు య 2,949-42 సెంట్లు విస్తీర్ణములవున్ని పాసుపాక్కు వజరానామా తే 29-3-44 దిని చోడవరం జిల్లా ఆఫీసు వద్ద బహిరంగంగా వేలం వేయబడును కావలసిన భోగట్టా సదరు జిల్లా ఆఫీసులో తెలిసికొనవచ్చును.

(సం) కె. యన్. అనంతరామన్,
ఎం. ఏ., బి. యల్. ఎస్టేటు కలెక్టర్.

గంటల పంచాంగం

స్వభాను సం॥ ఫాల్గున బ॥ త్రయో॥
1944 సం॥ మార్చి 22 బుధవారం
బు॥ త్ర రా 11-9 ధని ఉ 9-17 వర్జ్యం మ 3-58 ల 5-27 కు.

బ॥ చతుర్దశి మార్చి 23 గురువారం
గు॥ చతు రా 8-43 శత ఉ 7-35 పూభా తె 5-54 వర్జ్యం మ 1-32 ల 3-1 కు.

ఆంధ్రపత్రిక
స్వభాను సం॥ ఫాల్గున బ॥ త్రయో॥
బుధవారము

మద్రాసు బడ్జెటు

నిన్నటిదినం మద్రాసు ప్రభిత్వ రవారు 1944-45 సం॥రలో రాష్ట్రాదాయవ్యయ విధానములను సూచించుచూ చేసిన అంచనా ప్రకటన, ఇంతవరకూ వస్తున్న ఆనువాయితీకి భంగం కలగకుండా మిగులునే చూపెడు తున్నది. ప్రభుత్వమువారు ప్రకటించిన లెక్కల ప్రకారము నికరంగా 644 41 లక్షలు మిగులు కన్పడుతున్నది. 'సాహెబు ఎంత సంపాదించినా బూబుకు కుట్టుపోగులే' అన్నట్లు ఇంత పెద్దమొత్తం ఉన్నా రాష్ట్ర ప్రజల ఆర్థికాభివృద్ధికి విశేషంగా ఏమీ వినియోగించక పోకపోవటమే కాకుండా ప్రస్తుతమున్న శిస్తువిధానము తగ్గించే ఆలోచనకూడా లేదని చెబుతున్నారు. మిగిలిన ఈ ఆరుకోట్లలోనూ అయిదు కోట్లకు పైగా యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమానికి కూడ పెట్టి, ఎటొచ్చీ అమూలాబాపతు క్రింద 89 లక్షల 64 వేలు వినియోగించదలచారు. ఈ మొత్తంలో స్థానిక సంస్థలకు మోటారు బండ్ల చట్టముక్రిందా వృత్తిపన్నుక్రిందా రావలసిన రాబడి రాకపోవటంవల్ల 56 లక్షల 93 వేలు వారి కిచ్చారు. దానివల్ల రాష్ట్రప్రజల సంపద, సౌకర్యాలు ఎక్కువ పుతాయి అనడానికి వీలులేదు. ఇక పోతే 32 లక్షల 71 వేలు ప్రజోపయోగమైన కార్యాల వినియోగానికి వేరుచేయబడినది. ఈ ఖర్చు విషయంలో కూడా ప్రభుత్వంవారు ఒక అమోఘమైన సిద్ధాంతాన్ని ముందుంచుకొని నిర్ణయానికి వచ్చారని వారుచెప్పిన ఈక్రింది వాక్యాలవల్ల బోధపడగలదు. "యుద్ధమువల్ల ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల నెదుర్కొనుటకు గాని, నిపుణులైన పరిపాలనను కొనసాగించుటకు గాని అవసరమని తలచిన స్కీములను మాత్ర మిందు చేర్చుటకు ప్రత్యేక జాగ్రత తీసికొనబడినది" వారు తలపెట్టిన స్కీములలో ముఖ్యమైనవాటిని ప్రభుత్వవారు తెలియజేశారు. వాటి నిర్మాణంవల్ల ప్రజల సౌఖ్యసంపదలు ఎంత ఇనుమడిస్తాయో ప్రత్యేకంగా చెప్ప నవసరంలేదు. ఇంతకు మునుపే ప్రజలు కోరుతున్న ఏ స్కీము తలపెట్టినా, వారి స్మరణలో నుంచుకున్న పైసిద్ధాంతానికి భంగం కలుగుతున్నదనే గాబోలు ప్రభుత్వంవారి అభిప్రాయము!

వ్యయ అంచనాలలో గ్రామజల నిదుపాయాలకు 10 లక్షలు, ఎజ్జెన్ ప్రాథమిక పాఠశాలల అవసరములకు, వాటి ఉపాధ్యాయుల కరవు భత్యములకు ఏర్పాటు చేసిన మొత్తమును చూచి ప్రభుత్వమువారు సంతోషించవచ్చును. కాని ఈ మొత్తాలన్నీ నిలువజేయదలచుకున్న మొత్తంలో తగ్గించుకొని యుండవచ్చును గదా?

అధికాహార ఉత్పత్తివిధానము ననుసరించి లాభసాటి కావని వదలివేసిన ఇరిగేషను స్కీముల నిర్మాణము ప్రారంభించదలచి రని తెలియజేసిరి. కోటి రూపాయల ఎరువు 48 లక్షల విలువగల విత్తనాలు, 45 లక్షల విలువగల ఇనుప వ్యవసాయ పనిముట్లు వ్యవసాయ శాఖ ద్వారా కొనైరైతులకు అసలు ధరకన్న తక్కువకు విక్రయించటానికీ, ప్రభుత్వమువారు ఒక స్కీమును గురించి ఆలోచిస్తున్నారు. కొంత ఎరువు విత్తనాలు ఉచితంగా కూడా పంచిపెట్టెదరు. ఈ స్కీమును అమలు జరపటానికి శాశ్వత ఎడ్వాన్సుగా కోటి రూపాయీలు వ్యవసాయ శాఖ డైరెక్టరు వద్ద ఉంచబడును. ఈ స్కీము సకాలంలో అమలులోకి వచ్చునట్లు బీదరైతులకే దీని లబ్ధిచెందునట్లు చూడవలెను. పొగాకుమీద కేంద్రప్రభుత్వంవారి పన్ను రాబోతున్నది. కాబట్టి 1939 మద్రాసు పొగాకు చట్టం పన్ను తొలగించవచ్చునంటున్నారు.

ఆరుకోట్ల నిలువలోను 5 కోట్లకు పైగా యుద్ధానంతర పునర్నిర్మాణానికి రిజెన్యూ రిజర్వుఫండుకు మార్చారు. ఆ ఫండును వేటిక్రింద వినియోగించేది సూచన చేశారు. వాటిలో అనేకం గూర్చి ఇప్పటి నుంచి ఆలోచించటం, అనవసరమనీ కొన్ని తక్షణం జరుగవలసియున్నాయనీ చెప్పవలసియున్నది. అన్ని దేశాలవారికి పునర్నిర్మాణం ఉన్నది గాని మనదేశానికి నిర్మాణమే జరగవలసియున్నది. అంచనవల్ల ప్రజోపయోగ నిర్మాణములన్నిటిని యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమమనే దానిక్రింద నిలంబనంకాకూడదు. యుద్ధానంతర కార్యక్రమానికి, కేంద్రప్రభుత్వంవద్ద నుంచి రావలసిన పైకం ఇంగ్లాండులో భారతదేశ జమలో నిలువయున్న స్టర్లింగు నిలువల పంపరంలో ఈ రాష్ట్రానికి వచ్చే మొత్తం వినియోగించవచ్చు. కాని రాష్ట్రప్రభుత్వంవారి వైఖరి చూస్తే ఏమీ ఆలోచన ప్రయోజనం లేకుండా డబ్బు కూడపెట్టే బుద్ధి ప్రస్ఫుటమవుతున్నది.

బర్మా యుద్ధం

మిత్రసేనలు విజయంసాధించినందుకు మౌంటుబాటెన్ ప్రశంస

న్యూఢిల్లీ, మార్చి 20:

హుక్వాంగు లోయలోను, లిడోరంగు మందు బలమైన శత్రుసైన్యాలను ఎదుర్కొని మొదట ప్రతికూల పరిస్థితి కలిగినా ధైర్యసాహసంతో పోరాడి శత్రువు ఉద్దేశించిన ఎత్తుకు పాగనీకుండా విజయం సాధించిన మిత్రసేనల సాహసకృత్యములను ప్రశంసిస్తూ అమ్మియ ఆసియా ప్రధాన సేనాని వౌంటు బాటెన్‌గారు జనరలు స్టిల్వెల్‌గారికి ఒక సందేశం అందజేసిరి.

అరఖాన్‌లో మిత్రపురోగమనం

మిత్రవిమానాలు 18-19 రాత్రి శత్రుస్థావరాలపై దాడులుసాగిస్తూ కలేవాయందలి శత్రుసైన్యపు స్థావరములను యితరలక్ష్యాలను తీవ్రంగా బాంబుచేసెను. పోరాట విమానాలు అరఖాను, కలడాను, మయూ ప్రాంతాలందలి శత్రుస్థానాలపై దెబ్బతీసి 18 పడవలను నాశనమొనర్చెనట. జైపు బాంబర్లు బుతిడాంగు ప్రాంతమున శత్రులక్ష్యాలపై తీవ్రంగా బాంబులుచేసెను. ఈ చర్యలలో పాల్గొన్నవాటిలో ఒక మిత్రవిమానం తప్పిపోయెను.

అరఖాయరంగంలో మయూ పర్వత ప్రాంతమున మనసేనలు మార్చి 19 వ తేదీని కొంత ముందంజవేసెను. శత్రువుమీద తీవ్ర విమానదాడులు ఫరంగినుండ్లు కాల్పులు జరిగిన ఫలితముగా మాంగ్డా బుతిడాంగుపోడుకు ఉత్తరమున ఒక ఉన్నత స్థలమునుండి శత్రువు తరుమగొట్టబడెను. అక్కడికి పూర్వుగా కొంతప్రదేశమున మనవారు ఫిరంగి కాల్పులవల్ల శత్రుసైన్యానికి ఎక్కువనష్టం కలుగజేసిరి.

కంబాన్ లోయలో కులడాన్ నది కలిసేచోట పిచాంగ్ అను పలంవద్ద శత్రువు మిత్రస్థావరంమీద పోటు జరిపెను. మొదట శత్రువుకు విజయం కలిగెను కాని పట్టుమ్రికా సేన తిరుగుదాడి గావించి ఆ స్థానాన్ని తిరిగి వశపరుచుకొనిరి. ఈపోరులో శత్రువుకు విశేషనష్టం కలిగింది.

చిన్ కొండలలో పరిస్థితి మార్పులేకున్నది. టిడిం ఉత్తరమున కొన్ని శత్రుసైనికుల బట్లు ఉపద్రవం రేపుచులానున మిత్రసేనలు గావించెను.

హుక్వాంగు లోయ దక్షిణద్వారమందు జంబూబాబు దక్షిణభాగములో పైనా సేనలు శత్రుసేన పార్శ్వమునుండి ముందుకు జల్లి ఆప్రదేశమును ఆక్రమించుకొన్నందున శత్రువు వెనుక పారిపోవుచున్నాడు పట్టుమున పైనా సేనలు టాసులంను ఆక్రమించుకొన్నవి.

సుంప్రబం ఆక్రమణ

న్యూఢిల్లీ, మార్చి 21:

పోర్టుహార్కుజలోయలో కొండెలమధ్యను జపానువారి స్వాధీనమునందున్న సుంప్రబం అను సురక్షిత ప్రదేశమున బ్రిగేడియరు బరరుమశుగారి గూర్కా సేనలు ఆక్రమించుకొనినట్లు భారతదేశములో జనరల్ స్టిల్వెల్‌గారి కేంద్రమునుండి ఒక ప్రకటన గావింపబడినది. పిన్నిగాను మనసేనలు ఆక్రమించుకొనిన పిమ్మట పూడుపదనులు మనవిమానాలు సుంప్రబంపై తీవ్రమగుదాడులు సలిపినవనియు అటుపిమ్మటనే ఈ నగరం స్వాధీనమైనదనియు ప్రకటింపబడినది. మోగాంగులాయి ప్రాంతమున పైనా సేనలు 19 వ తేదిన పనివిగను ఆక్రమించుకొనినట్లు ప్రకటింపబడినది. (అ. ప్రె.)

'ప్రతి ఒక్కరు ఇండియావల్ల లాభించేవారే: బ్రిటన్, డొమినియన్లు, అమెరికా ఒకేముఠా'

అసెంబ్లీలో అబ్దుర్ రషీద్‌గారి ప్రకటన

'యు. కె. సి. సి. నిజస్వరూపం రాజకీయం' అని శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 20:

దేశరక్షణకై తూర్పు పాలిమేరలో చేయవలసినదంతా అధికారులు చేస్తున్నారా? అని నేడు కేంద్రశాసనసభలో అబ్దుర్ రషీద్ చౌదరిగారు ప్రశ్నించిరి.

"ప్రతి ఒక్కరు ఇండియాను స్వార్థంకోసం వినియోగించుకోవలెనని చూచేవారే గదా! ఈదేశంపై లాభించేందుకుగాను బ్రిటన్, డొమినియను రాజ్యాలు, అమెరికా అంతా కలసి ఒక కంపెనీ లేవదీసినట్లుగా కనుపిస్తున్నది." అని చౌదరిగారు ప్రకటించిరి.

అస్సాంలో వాషింగ్‌టన్

అస్సాంలో అమెరికను వ్యాపారులచర్యలను చౌదరిగారు ఇట్లు వివరించిరి: "అస్సాం బెంగాల్ రైల్వే అమెరికనులకివ్వబడినది. వారు న్యూ వాషింగ్‌టన్ అనే నగరాన్ని నెలకొల్పినారు. అందులో వీధులకు రూజువెల్టు, చెండల్ విల్కి పేర్లు పెట్టినారు."

పునరుద్ధరణ కమిటీలలో అన్ని పక్షములకు వుండవలసినంత ప్రాతినిధ్యం ప్రస్తుతం లేదని సర్ యఫ్. ఇ. జేమ్సు ప్రసంగించెను

లాటరీ బాండ్లు జనానికి చెబుపు

లాటరీ బాండ్లద్వారా ప్రభుత్వ ధనసంపాదన జనసామాన్యాన్ని నీతిబాహ్యులుగా చేయవచ్చును; జూదంలో వారికిగల పోజును పెంపుచేయగలదని సర్ విఠల్‌చంద్రా వర్కర్ నుడివెను.

ఫైనాన్సు బిల్లుపై నేడు తిరిగి ఆరంభమైన చర్చలో ప్రసంగిస్తూ టి. టి. కృష్ణమాచారిగారు రిట్లనిరి: "కాఫీమీద విధింపు మూలాన వ్యాపారంలోనుంచి చిన్న చిన్న వర్తకులు అదృశ్యమైపోతారు. వ్యాపారంలోని ఇంకా అనేకులకు ఈ విధింపు కంటకప్రాయం. వక్కలపై పన్ను వసూలుచేయడమే అసాధ్యం. పొగాకుపన్ను ఇప్పుడు ఎక్కువచేయవలసిన అవసరంలేదు.

బ్రిటిషుఉద్యోగుల దిగుమతి

"ఇద్దరు ఆహారనిల్వ నిపుణులను ప్రభుత్వం నియమించింది. దానివల్ల దేశానికి ఆ రేమేలుకలుగలేదు. భూగర్భపరిశోధకశాఖకు అధికారిగా బ్రిగేడియర్ ఫ్లీలర్‌గారిని తెచ్చివేయడం—అత్యంతశోచనీయం. ఈ శాఖ ఇప్పట్లో వృద్ధిగాకపోయినా నాకు అంగీకారమేగాని బ్రిటిషు ఉద్యోగులను మాత్రమే రద్దుచేయడం మాత్రం నేను సహించను.

"మూడు న్యూట్రియములను యుద్ధనేవికావళములు ఆక్రమించివని. మరికొందరు కూడా ఆ ప్రదేశములను వినియోగించుకుంటున్నారు.

"ఇంగ్లండునుండి ఇంకా ఉద్యోగులను ఇక్కడకు దిగుమతి చేయవలెనని ప్రభుత్వం సంకల్పించినట్లు వినికిడి. ఈ మాట అబద్ధమైతే ప్రభుత్వం వెంటనే ఆ సంగతి తెలియపరచవలెను."

యు. కె. సి. సి. రాజకీయ సంస్థ

యు. కె. సి. సి. అని పిలువబడే బ్రిటిషు వ్యాపారసంస్థ వర్తకంలో నిమగ్నమైవున్న నానికులకు ఇచ్చేజీతాలు 'ఇంతమరీ తక్కువ'గా ఎందుచేత వున్నవి? 25 ఏండ్ల సర్వీసు అనంతరం కుటుంబ అలవెన్సు 8 రూపాయలా వీరికిచ్చేది? అని సర్ జేమ్స్ అడిగెను.

మిగులు వుండగా విధింపులేల?

ఇండియాకు చాల ఆదాయం వస్తున్నదని ఒక వంక అంటూ, మళ్లీ ఈ విధింపులు దేనికి? అని అబ్దుల్ రషీద్ చౌదరిగారన్నారు. వక్కలమీద పన్ను గురించి మాట్లాడుతూ చౌదరిగారిట్లనిరి:—"వక్కలమీద పన్ను ఏవిధంగా వెస్తారు? తమ దొడ్లలోని చెట్లలోనుండి జనం తీసుకుని వాడుకునే పచ్చివక్కమీద విధింపు జరిగే విధమేది?" హుక్కాలో వాడే పొగాకు మీద నోట్లో వేసుకునే పొగాకు మీద విధింపులేకుండా చేయమని చౌదరిగారు కోరిరి. అస్సాం వాసులకు కేంద్రప్రభుత్వ సర్వీసులలో సరియైన ప్రాతినిధ్యం లేదని వారనిరి. అధికార్లు అనేక తావులలో ప్రజలతో సంబంధంలేక వున్నారనీ, అందుచేత లంచగొండితనం అవినీతి ప్రబలిందనీ వారు చెప్పిరి.

'అయితే వోట్ మాకే ఇవ్వు!'

ఫైనాన్సుబిల్లుకు అనకూలంగా వోటు చేస్తానని చెప్పి సర్ విఠల్‌చంద్రావర్కర్‌గారిట్లనిరి: "అధిక చలామణి వృద్ధికి పారిశ్రామికులపై నిందవేయరాదు. ఆ ప్రవాహంలో వారూ కొట్టుకపోయినారు. (నవ్వు.)

1940 లో అప్పటికే శత్రు సమీపమైన జపానుకు బియ్యం బెంగాల్ నుంచి పంపనిచ్చిన ఈప్రభుత్వమూ భారత పారిశ్రామికులను నిందించేది? అరవాణాకు దేశవాళీ పడవలను వినియోగించడానికి నిరాకరించిన ఈప్రభుత్వమూ ఒకరిని నిందించేది"

అంతట 'అట్లయితే వోటు మాకే ఇవ్వండి' అని ప్రభుత్వ ప్రతిపక్షవర్గసభ్యులు కేకలు వేసిరి.

సేమనలిస్టుపార్టీవారు తదితరులు అధికార స్వీకారంచేసి ఇప్పటికన్న బాగా గవర్నమెంటు నడుపగలిగితే 'నా వోటు మీదే'నని సర్ విఠల్‌గారు బదులు చెప్పిరి.

బంగారు అమ్మకాలపై సర్ విఠల్‌గారిట్లనిరి:

"బంగారు అమ్మకంలో విదేశీ వ్యాపారులకు 15 కోట్ల రూపాయల లాభం వస్తున్నది. అదంతా ఇండియాకుగనక వస్తే, లేక అందులో ఏకొంత భాగమైనా వస్తే, ఆర్థికంగా దేశంపై ఒత్తిడి తగ్గుతుంది."

గవర్నమెంటు బాండ్ల విషయమై సర్ విఠల్‌గారిట్లనిరి: "ఈ బాండ్లపట్ల ప్రజలవైఖరి, యుద్ధ పరిస్థితిలో అభివృద్ధిగలగడం మూలాన కొంతమార్పు చెందినది. అంతేకాని ప్రభుత్వంపట్ల ప్రజలవైఖరిలో మార్పు వచ్చికాదు."

దేశరక్షణ వ్యయాన్ని గూర్చి సర్ విఠల్‌గారిట్లనిరి. "ఒకరి దాతృత్వాన్ని మనం అర్థించడంలేదు. లెక్క కట్టడంలో న్యాయం పాటించవలసిందని మాత్రమే భారతీయుల కోరిక."

ఇరాన్ పత్రికల స్వాతంత్ర్యప్రియత్వం

నిర్బంధోచిత విద్యావిధానం

బొంబాయి, మార్చి 20:

ఇరాన్ దేశపు విజ్ఞానరాయబారుల నాయకుడైన అలీ అష్గర్ హిక్మత్‌గారు నేడు పత్రికారమయితల సభలో ఉపన్యసిస్తూ, ఇరాన్‌లో పత్రికలేర్పడి చాలా కొద్దికాలమైనప్పటికీ, రాజధాని నగరమైన టెహరాన్‌లో మొత్తం అరవై లేక డెబ్బయి పత్రికలున్నవనీ, సదినపత్రికలనీ, పత్రికలు సామాన్యంగా నడపబడుతున్నవనీ, తమ స్వాతంత్ర్యానికి ఏపాటి భంగం కలిగినా అలి సహించనవనీ చెప్పారు.

ఇరాన్ దేశస్థులు కవిత్వప్రియులనీ, కవిత్వానికి తమ దేశం ప్రసిద్ధిచెందిందనీ, నాటకం కొత్తగా అభివృద్ధి చెందుతున్నదనీ అన్నారు. దేశంలో స్త్రీవిద్య అభివృద్ధిచెందుతున్నదనీ, సంఘ, అభివృద్ధిచెందవలెనన్న పనిభారమైన స్త్రీలు అభివృద్ధినందటం చాలా అవసరమని యావన్మంది గుర్తించినారనీ, స్కూళ్లలోనూ, కళాశాలల్లోనూ కూడా స్త్రీలు పురుషులు కలిసి చదువుకున్నారనీ, సర్వింధోచిత విద్యావిధానం అమలులో వున్నదనీ చెప్పినారు.

మదరాసు డిటినన్యూల విడుదల

మరో 13 గురు

మదరాసు, మార్చి 21:

మదరాసు ప్రభుత్వంవారు మార్చి 10 తేదీ తర్వాత 13 డిటినన్యూలను యెట్టి షరతులు లేక విడుదలచేశారు. వారిలో అమ్ముస్వామి నాథను, మంజుభాషిణి, వెంకటరమణగార్లు కలరు. అందరు దక్షిణాల్లో వారే.

ఫెడరేషనునుండి విడిపోవు హక్కు

శ్రీ కాశీశ్వరరావుపంతులుగారి 5 ప్రకటన

బెజవాడ, మార్చి 20:

మాజీప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

ఇష్టమువచ్చుచో, విడిపోవుహక్కును యు. ఎస్. ఎస్. ఆర్. తనలో కలిసియున్న రిపబ్లికుల కన్నిటికిని యిచ్చియుండుటచేత ఈ దేశములోగూడ ఈ సిద్ధాంతమును వంగీకరింపవలెనని కొందరు గట్టిగా పట్టుచున్నట్లు కనబడుచున్నది. మనదేశములో ఫెడరేషను యేర్పడునప్పుడు, దానిలో చేరియుండు భాగములకు యిట్టిహక్కు యివ్వరాదని నేను బహిరంగముగా చెప్పగోరుచున్నాను. ఇండియాను సోవియటు రష్యాకును యెట్టిసామ్యమూలేదు. అనేక స్వతంత్రదేశములు విచ్ఛిన్నముగా వచ్చిచేరుటచేత సోవియటు యూనియను యేర్పడినది. ఇంకా కొన్ని పరిసరదేశముల నాకర్షించి బిగోపాలో తమపలుకుబడిని పెంపొందించుకొనుటకై ఈ హక్కును సోవియటు రష్యావారొసంగుచున్నారు. భారతదేశమన్నచో అఖండమైనదేశము. అనాదికాలమునుండియు నడి సాంఘికముగాను, సాంస్కృతికముగాను, ఆధ్యాత్మికముగాను, రాజకీయముగాను సంపూర్ణ సాజాత్యముతో నలరారుచున్నది. ప్రకృతి సిద్ధమైనట్టియు, మార్చ వీలులేనట్టి సరిహద్దులు భారతదేశమునకు విలక్షణమైన జాతీయతను, ప్రత్యేక వ్యక్తిత్వమును సముకూర్చుచున్నవి.

లిన్లిత్గో ప్రభువు

లండన్, మార్చి 20:

లిన్లిత్గో ప్రభువు స్కాట్లండు చర్చి జనరల్ అసెంబ్లీ మైనమగ నియమింపబడినట్లు డౌనింగ్ వీధి ప్రకటన తెలుపుతోంది.

శ్రీ భులాభాయి గారికి కేంద్రసభ్యుల తంతి

న్యూఢిల్లీ, మార్చి 19:

కేంద్ర శాసనసభలోని కాంగ్రెసుపక్షం వారు శ్రీమతి సరోజినీదేవిగారిని బుధవారం జరగబోయే తమ పార్టీ సమావేశానికి ఆహ్వానించినట్లు తెలుస్తున్నది.

అంతేగాకుండా, కేంద్రశాసనసభ కాంగ్రెసుపార్టీ నాయకులైన శ్రీ భులాభాయి దేశాయిగారిని కూడా రమ్మని కోరుతూ తంతివార్త పంపినట్లుకూడా తెలుస్తున్నది. అసెంబ్లీ సమావేశానికి కాంగ్రెసు సభ్యులు హాజరయ్యే విషయంలోనూ, కేంద్ర, రాష్ట్ర శాసనసభ్యులు యావన్మందితోటి ఒక సమావేశం కేంద్రసభాధ్యక్షులు ఏర్పాటు చేయవలసిందంటూ, శ్రీ సి. రాజగోపాలాచారిగారు చేసిన సూచనపైనున్నూ సలహా యివ్వవలసినదిగా శ్రీ భులాభాయిగారిని కోరినారు.

ఇంతవరకు శ్రీ దేశాయిగారివద్దనుండి జవాబురాలేదు. యు. పి.

నిష్పక్షనాయకుల సభ

లక్నో, మార్చి 20:—

ఏప్రిల్ 7 తేదీన సర్ తేజబహదూర్ సప్రూ అధ్యక్షతను ప్రారంభమగు నిష్పక్ష నాయకుల సభకు డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ, సర్ మహారాజసింగ్, పండిత కుంజ్రూ, సర్ గోకులచంద్ నరాంగు, రాయ్ బహదూర్ మోహన్‌సింగు ఖాన్ సర్దార్ శాంతిసింగు, సర్ ముత్తయ్యచెట్టి మున్నగువారు వచ్చెదరు. సప్రూగారి అధ్యక్షోపన్యాసా నంతరము డా॥ ఎమ్. ఆర్. జయకరుగారు ప్రధాన తీర్మానమును ప్రతిపాదింతురు. తరువాత సభ మరునాటి వరకు ఆపబడును. అ. ప్రె.

రైతులకు ఎరువులు

న్యూఢిల్లీ, మార్చి 21:

వీలైనంత త్వరలో సంవత్సరమునకు 3 లక్షల 50 టన్నుల అమోనియమ్ సల్ఫేటునుగాని, దానితో సమమగు నైత్రజని ఎరువులనుగాని సరఫరా చేయ ప్రభుత్వము వారు ద్దేశించుచున్నారని కేంద్ర ఎసెంబ్లీలో కృష్ణమాచారి ప్రశ్నకు ప్రత్యుత్తరమొసంగుచు సర్ రామస్వామి మొదల్యారుగారు చెప్పిరి.

1944 సం॥లో బ్రిటను, ఉత్తర అమెరికాలనుండి 42 వేల టన్నుల అమోనియమ్ సల్ఫేటును ప్రభుత్వమువారు దిగుమతి చేయదలచుచున్నారని ఆయన చెప్పెను. రసాయనిక పారిశ్రామికులతో కలసి అమోనియమ్ సల్ఫేటును ఈ దేశములో తయారు చేయుటకు యంత్రసామగ్రిని నెలకొల్ప ప్రభుత్వము వారుద్దేశించుచున్నారా యని యడుగగా ఉద్దేశించుచున్నారు అని సభ్యులొకరు చెప్పెను. అ. ప్రె.

మదరాసు బడ్జెటు

అడ్వైజరు సమర్థనము

మదరాసు, మార్చి 21:

సర్ హ్యూహూటు, మదరాసు గవర్నరు జ్జిఅడ్వైజరు, ఈ సంవత్సరపు ప్రభుత్వ బడ్జెటును సమర్థించుచు పత్రికాప్రకటనతో యిట్లు తెలిపిరి: ఈ బడ్జెటు కాలంగడుపుటకు తయారుచేయబడింది. అంచనాలు యెట్టి దాపరికంతో తయారుచేయబడలేదు. నిలువ యెంత మిగిలేదీ దాచకుండా ప్రభుత్వంవారు తెలిపిరి. యుద్ధానంతరం ప్రజాసౌకర్యం అభివృద్ధికై పెద్దమొత్తాలను వ్యయపరుచకతప్పదు. ఆయా ఇండ్ల ఆదాయంనుండి ఆ వ్యయమునకు వీలుండదు. కావున యిప్పటినుండియే, ఎంతమొత్తం నిలువజేయుటకు వీలుండునో అంతమొత్తం నిలువజేయుటఅవసరం.

బడ్జెటులో ఖర్చు అంచనాలు మితంగానే ఉన్నవి. ప్రజోపయుక్తపు సర్వీసులన్నియు సామర్థ్యముగ కొనసాగుచుండవలెను. ప్రజలకు కూటికి గడ్డకు లోటులేకుండుటేగాక, భవిష్యత్తులో సాంఘిక జీవితాభివృద్ధికై కొంత నిలువజేయుటకూడ అవసరం. ప్రజాసౌకర్యములకు అవసరమైన స్కీములు ఎన్నో దృష్టిలోనున్నవిగాని, అందులకు అవసరమగు సాధనసంపద అంగబలము లేనందువల్ల యీ స్కీములన్నియు యుద్ధము ముగిసేవరకు వాయిదా వేయాల్సి వచ్చింది. యుద్ధానంతరం చక్కటిరోడ్లను నిర్మింప ప్రభుత్వంవారి ఉద్దేశం. రోడ్ల నిర్మాణమునకు యిది సమయంకాదు. ఇపుడు రోడ్లు చెడకుండా చూచుటే మనపని.

అధికద్రవ్య చెలామణి సంబంధించిన ఒక ముఖ్య విషయం చెప్పవలసియుంది. అవసరమైన దానికన్న యెక్కువ మొత్తం ఖర్చుచేయడం అనుచితం. ఈ సూత్రం వ్యక్తులేగాక, ప్రభుత్వంవారు కూడ పాటించాలి. ఈదృష్టితోనే అతి ముఖ్యమగు స్కీములను మాత్రమే ప్రభుత్వం వారు అమలు జరుపుచున్నారు. యుద్ధాపద్రవాలకు ఉపయోగపడని స్కీములు అంత ముఖ్యముకావని తోచినవి వాయిదా వేయబడుచున్నవి. ముఖ్యమగు స్కీముల విషయమున యెట్టి ఆలస్యంలేకుండా అమలు జరుపుటకు అన్ని యేర్పాటులు జరుగుచున్నవి. అ. ప్రె.

బొంబాయి, మార్చి 21:—

బొంబాయి ప్రధానమార్కెట్ మూయబడెను.

యేలం నోటీసు

విశాఖపట్నం యెస్టేటు యిలాకా భీమునిపట్నం రేవడితాణాలలో చేరిన

యీ దిగువ నదహరించిన గ్రామములలోగల బంజగ్రామములలోని సాగుహక్కు నజరానాకు 30-3-44 తేదిని భీమునిపట్టణం తాణా ఆఫీసువద్ద బహిరంగముగా యేలం చేయబడును. కావలయువారు పోస్టు ఆఫీసు కలక్టరువారికిగాని, తాణా అమీను గారికిగాని వ్రాయవలెను.

గ్రామం.	తాణా.	విస్తీర్ణం.
1. గూడెపువల్స 2-వ ఓట్టు	భీమునిపట్నం తాణా	యం. 100 - 21 సెం.
2. ఆనుపాం	,,	12 - 31
3. కంచరపాలెం	,,	30 - 43
4. తాళవల్స	,,	14 - 96
5 కంచేరు	,,	73 - 82
6. రాతాపు	,,	16 - 00
7. చిప్పాడ	,,	48 - 88
8. కొండపు	రేవడి తాణా	25 - 00
9. మోదవల్స	,,	30 - 00
10. గండిపుంతాం	,,	30 - 00
11. పెల్లంకి పెద్దిసాలెం	,,	10 - 00

(సం.) కె. యస్. అనంతరామన్,
ఎం. ఏ., బి. సి. ఎస్., యస్టేటు కలక్టరు

ఉచితము

5 సం॥ గ్యారంటీగల నిజమైన రిస్టువాచి.

మా స్టాందర్డు న్యూగోల్డు దాని ఆభరణాలు నిజమైన బంగారంవలె నుండును. ఎంత తెలివిగల నగల వర్తకుడుగూడ భేదం కనుక్కోలేడు.
మా స్టాందర్డు గోల్డును విస్తారంగా వ్యాప్తిపరచటానికి 3 రు॥ స్టాందర్డు గోల్డు4 ఫ్యాన్సీ ముంజేతి పట్టాలు ఒక జత చెవిపోగులు, రెండు దాంబే ప్యాషన్ వుంగరాలు అన్ని రు 25/-లు ఖరీదుగలవి రు 5-లకు మాత్రమే యివ్వబడును. మా వైశిష్ట్యతల ప్రకారం ఆర్డర్లుపంపు ప్రతి యేజంటుకు ఒక నిజమైన రిస్టువాచి సప్లయిచేయబడును- ఒకరి పేరుతో 3 కెట్లు తెప్పించుకొన్నచో పోస్టేజి ఉచితము- 2 (2-91)

WEST END TRADERS, (A P.) P. B. 43, AMRITSAR (Punjab)

శాస్త్రీయమైన ఔషధములు.

శాస్త్రీయముగ తయారుకాబడిన ఔషధములు ఎట్టివ్యాధినైనను నివారణచేయగలవు. అట్టిశాస్త్రీయ ఔషధములను మిగుల శ్రద్ధతో తయారుచేయుచు ఆంధ్రుల ఆదరాభిమానముల బడయుచున్న సంస్థ

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,
చింతలూరు.

ఆలమూరుపోస్టు, తూర్పు గోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 30 బ్రాంచీలు గలవు. కేటలాగు ఉచితము.

జనరల్ అస్యూరెన్సు

సొసైటీ, లిమిటెడ్.,

స్థాపితం 1907. 1943 హెడ్డాఫీసు, అజ్మీర్.

మరియొక అభివృద్ధి సంవత్సరము
జీవితభీమా క్రొత్తవ్యాపారము
1 కోటి 21 లక్షలరూపాయలకు మించినది.
(గత సాలులో కంటె 70% హెచ్చుగా పెరిగినది)
చెల్లించిన క్లెయిములు మొత్తము 1 కోటిరూపాయలకు మించినది.
త్వరలో అగ్ని, నౌకా, ప్రమాదముల భీమా వ్యాపారం గూడ ప్రారంభింపబడును.

పాలసీహోల్డర్లు, యేజంట్లు, సిబ్బంది యొక్కయు చున్న నిరంతర ప్రోత్సాహమునకు మహాకారమునకు మేనేజింగుడైరెక్టరు తమ కృతజ్ఞతను తెలుపుచున్నారు.
వివరములకు దిగువ తెలిపిన యే అడ్రసునైనను వ్రాసి తెలిసికొనవచ్చును:

బి.ఎన్.జలాన్, సీనియర్ పార్టనర్, బ్రహ్మదత్తగారు,
మెసర్సు. సూరాజ్మల్ నగర్‌మల్, కలకత్తా, చైర్మన్. బి. ఎస్.సి., ఎల్.ఎల్.బి., ఎఫ్. ఎస్.ఎస్. (లండన్), జనరల్ మేనేజరు.

బ్రాంచిమేనేజరు, 111, గాంధీరోడ్, బెంగుళూరు సిటీ.
అర్గనైజరు, 155, తేరకీథి, బళ్లారి, (ఎస్ ఐ)
అర్గనైజింగ్ సెక్రెటరీ, 60, జేమ్సు స్ట్రీట్, సికింద్రాబాద్. (డక్కన్)

లివర్జన్

లివరు వ్యాధులన్నిటికి

లివర్జన్ తయారుచేయు విధానము ఏళ్లతరబడి ఓపికతో పరిశోధన, జాగ్రత్తగా రోగులపై ప్రయోగించుట జరిగిన పిమ్మట లోపరహితముగా చేయబడినది. తరతరాలుగా లివరుకు బలమునిచ్చుటకు శ్రేష్ఠమయినవిగా నిర్ణయించబడిన దేశీయ ఓషధులను, బి. పి. లో లివరుకు ఉత్తేజము నిచ్చునట్టివియు పిత్తరసమును బయలు చెడలించునట్టివియు అయిన మంగులను శాస్త్రీయముగ చేర్చుటవలన అన్నివిధములయిన లివరు జబ్బులను పోగొట్టు ఈ అమోఘ ఔషధము తయారయినది. లివర్జన్ మలబద్ధకమును పోగొట్టును; జీర్ణశక్తిని బాగా వృద్ధిచేయును; లివరుయొక్క ఒత్తిడిని తగ్గించును.

సోండర్

ఫార్మసూటికల్ వర్క్సు లిమిటెడ్, కలకత్తా.

SPK. 24 TG.

స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, డిపో,
114, నైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

రాజోలు

ఇటీవ జాయింటు రిజిస్ట్రారుగా పని చేయుచున్న వందిగామ సత్యనారాయణ గారు 16 వ తేదీ మరణించిరి.

బళ్లారి

మల్లయ్య అనబడువాని బాధనహించలేక వంపిరని నేరారోపణ చేయబడిన డి. వీరారెడ్డి మరి ముగ్గురూ నిర్దోషులని బళ్లారి సెషన్సుజడ్జీగారు తీర్పు చెప్పిరి.

ఆదోని

ఇచటికి 5 మైళ్ల దూరంలోవున్న నాగనాగనపల్లిలో 14 తేదీరాత్రి 20 గడ్డివాములు తగులబడినవి. మూడు నాలుగు వేల రూపాయిలవరకూ నష్టము కలిగియుండవచ్చును.

నిడుబ్రోలు

గుంటూరుమండలి తెపాలా బంట్రోతుల తక్కువతరగతి వుద్యోగుల సంఘపుశుభ్యుల సమావేశం ప్రభాత్ టాకీస్‌లో శ్రీ యం. హనుమంతరావుగారి యధ్యక్షతను 12 వ తేదీన జరిగింది.

నంద్యాల

ఇక్కడ నూనెమిల్లుల సంఘం కార్యదర్శి వాసుదేవయ్య శెట్టిగారి అధ్యక్షతను సమావేశమై వేరుసెనగనూనె ఎగుమతికి గల ఇబ్బందులను పరిశీలించి వాటిని తొలగించవలసిందని ప్రభుత్వమును కోరుచూ తీర్మానం చేసినారు.

సామర్లకోట

బర్మా కాందిశీకుల సౌకర్యార్థం ఇక్కడి ఏర్పడిన శరణాలయమునకు ఇండియా ప్రభుత్వంవారు 500 రూపాయిలు మంజూరు చేసిరి. స్థానిక ప్రేమసమాజంవారు ఈ శరణాలయమును నడుపుచున్నారు. ఇండియా ప్రభుత్వంవారు వీరి కృషిని ప్రశంసించిరి.

అనంతపురం

ఈజిల్లాలో గతమాసంలో ప్రారంభింపబడిన రెండు క్షామనివారణ కేంద్రములలో ఆమిదాలకేంద్రమును 11వ తేదీ నుంచి మూసివేసినారు. పేరూరుకేంద్రంలో రోజుకు సుమారు 600 కూలీలు పనిచేయుచున్నారు.

చిత్తూరు

చిత్తూరులోని పత్రికావిలేఖరులు 14 వ తేదీన జిల్లాకలెక్టరు పట్టాభిలేఖ్ గారిని కలుసుకొని చిత్తూరుప్రజల ఇబ్బందులను నివేదించిరి. కలెక్టరుగారు తగిన చర్యల తీసుకొని ప్రజల ఇబ్బందులను తొలగించుటకు ప్రయత్నింతుమని చెప్పిరి.

ఏలూరు

పశ్చిమగోదావరిజిల్లా తణుకు గ్రామంలో ప్రాక్టీసు చేయుచున్న శ్రీ డాక్టరు సూర్యనారాయణరావుపంతులుగారిని ఆంధ్రజిల్లాలలో ఐ. ఎ. ఎం. సి. టూరింగు ప్రోపగండా ఆఫీసరుగా ఏర్పాటు చేసినట్లు తెలిసినది.

నిడదవోలు

నిడదవోలు 18:— సుమారు రెండు నెలల నుండి ఈ ప్రాంతములలో ప్రతివారికి చిన్న పెద్ద, ఆడ, మగ అను భేదములేకుండా శరీరమునిండా కురుపులు లేచుచున్నవి. ఈ కురుపులు యిట్లు ప్రతివారికి వేయుటకు కారణము; గాలిపాటు అనియు గాలిలో ఏవో విషసంబంధమైన వాయువులు కలియుటచే ఈ కురుపులు వ్యాప్తికొందెననియు వైద్యులచే ఊహింపబడుచున్నది.

మదనపల్లి

మదనపల్లి జిల్లాపరిషత్ తర్వాత సీటిని కూడిన కార్యవర్గంగ ఎన్నుకొనిరి:— యాజకవర్గం— అధ్యక్షుడు:— శ్రీ. ఆర్. శేషగిరిరావుగారు, ఎన్నుకొన్న అధ్యక్షుడు:— శ్రీ పి. యస్. చారిగారు, కార్యదర్శులు:— 1. శ్రీమతి. కమలాబాయ్ త్రిలోకికర్ గారు 2. శ్రీమతి జయలక్ష్మికుమార్ గారు, కోశాధికారి:— శ్రీ బి. ఆర్. కుమార్ గారు. లైబ్రేరియన్:— శ్రీ ఆర్. సి కొలిగిగారు. శ్రీ. ఆర్. లక్ష్మణరావు (మాజీ కార్యదర్శి) సంఘసభ్యులకు విందు చేసిరి.

హోసపేట

మార్చి 19: ఇక్కడకు ప్రభుత్వం జెల్లాంగానగోలు అధికారిని నియమింపనున్నట్లు తెలియుచున్నది.

ఇక్కడ రేమనింగ్ ఎలా అనులజరుగునన్నదో తెలిసికొనుటకు ఆహారధాన్యముల కంట్రోలు ఆఫీసరుగారు 14 వ తేదీన ఇచ్చటకు వచ్చిరి.

బందరు

బృందావనపురంలో త్యాగరాజమందిర నిర్మాణ విషయమై ఆలోచించుటకు శ్రీ తటవర్తి నాగపోతరావుగారి అధ్యక్షతను 12 వ తేదీ బృందావనట్రాకీసు హాలులో సభ జరిగింది. శ్రీ చల్లపల్లి రాజాగారు అధ్యక్షులుగా, వుయ్యూరు కుమారరాజా, నాగపోతరావు, రమణయ్యనాయుడు, కాంగ్రెసుల శ్రీనివాస జగన్నాథరావుగార్లు ఉపాధ్యక్షులుగా మరికొందరు కార్యదర్శులుగాను గల ఒక కార్యనిర్వాహకవర్గం ఎన్నుకోబడింది. మరి 21 మంది కార్యవర్గసభ్యులుగా కూడా ఎన్నుకోబడిరి.

గుంటూరుజిల్లా ముస్లిం మహాసభ

హామీద్ ఖాన్‌గారి అధ్యక్షతను జరిగింది

గుంటూరు, మార్చి 19:

స్థానిక బొంబాయి టాకీసుహాలులో గుంటూరుజిల్లా మహమ్మదీయ మహాసభ అబ్దుల్ హమీద్ ఖాన్ గారి అధ్యక్షతను జరిగింది. పాములపాటి వెంకటకృష్ణయ్య చౌదరిగారు సభ ప్రారంభోత్సవం జరిపారు. బెజవాడ రామచంద్రారెడ్డిగారు సభకు హాజరైనారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు మహమ్మద్ మస్తానుగారు సభికులకు అధ్యక్షులకు స్వాగతమిచ్చిరి.

హమీద్ ఖాన్ గారు తమ అధ్యక్ష ప్రసంగంలో పాకిస్తాన్ హిందువులకే ఎక్కువ లాభకరంగా వుంటుందనీ, పాకిస్తాన్‌లో వున్న ఇతర మతస్థుల హక్కులు పూర్తిగా రక్షింపబడుననీ జిన్నాగారు, కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపుటకు ఎప్పుడూ సిద్ధంగానే వున్నారనీ, కాంగ్రెస్ ముస్లింలీగ్ ఒక ఒడంబడికకు రాబోవుచుండగా పండిత్ జవహర్‌లాల్ నెహ్రూగారు కలకత్తాలో ఒక ఉపన్యాసం చేసారనీ అందేత ఆరాజీ యత్నం భగ్నమైందనీ చెప్పారు. నెహ్రూగారు ఉపన్యాసంలో ఇండియాలో రెండే పక్షాలున్నాయని ఒకటి కాంగ్రెస్, రెండవది బ్రిటిషు ప్రభుత్వం అనీ చెప్పి ముస్లింలీగును నిర్లక్ష్యం చేసినారు" అని హమీద్ ఖాన్‌గారు చెప్పారు.

1935 ఇండియా చట్టం భారతీయ పరిస్థితులకు సరిపడలేదనీ చెప్పారు. ముస్లింలు ప్రత్యేక జాతివారుగ వారికి అనుకూలించే అంగీకారంగా ఉండే రాజ్యాంగ విధానాన్ని యేర్పాటు చేయాలన్నారు.

జిన్నాగారి నాయకత్వంలో విశ్వాసాన్ని ప్రకటించుచూ పాకిస్తాన్ లో తమ నమ్మకాన్ని పునః ప్రకటించుచూ తీర్మానాలు గావింపబడినాయి.

దివితాలూకా రైతుమహాసభ

దివితాలూకా రైతుమహాసభ మోపిదేవి నాటకశాలలో 12 వ తేది మధ్యాహ్నం 1 గంటకు శ్రీమతి ఈడ్పుగంటి వెంకటరత్నమాంబగారి అధ్యక్షతను సమావేశమయ్యెను. తాలూకాలో అన్నిప్రాంతముల నుండియు రైతు ప్రతినిధులును, రైతుసోదరులును సమావేశమునకు హాజరయిరి. సభకు హాజరయినవారిలో వేముల కూర్మయ్య గారు, శ్రీ కాశీనాథుని పూర్ణమల్లికార్జునుడుగారు మొదలగు ప్రముఖులు గలరు.

అధ్యక్షులు, ప్రస్తుతము రైతుల నెదుర్కొనుచున్న క్లిష్టసమస్యలను పేర్కొనుచు వాటి నివారణముగా నివారించుకొనవలసిన ఉపాయములను గూడ సూచించిరి. ప్రస్తుతము దేశము నెదుర్కొన్న ఆహారధాన్యాదుల కొరతనుగూర్చి ప్రస్తావించుచు దానిని చక్కబరచుటకు అధికాహారోత్పత్తియే ముఖ్యసాధనమనియు, అందుకుగాను వలయు సరుపాయములు రైతుసంఘముల ద్వారా ప్రభుత్వమునుండి పొంది, దేశాభ్యున్నతికి మూలకారకులైన రైతుయొక్క శ్రేయస్సుకు పాటుపడవలయునని హెచ్చరించిరి.

అఖిలభారత కిసాన్ మహాసభనుండి ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము చీలిపోయి, కాన్స్టిట్యూషన్ రద్దుచేసి ఏకాభిప్రాయ రచి రైతుసంఘ స్వతంత్రాధికారములను నడిపించుట నుండి తిరిగి రైతుసంఘ పునరుద్ధరణవరకు జరిగిన యంశములన్నిటిని విపులముగా సింహావలోకనము చేసిరి.

కార్యదర్శిగారు తమ నివేదికలో, రైతుసంఘ పునరుద్ధరణ జరిగిన తర్వాత నిర్వర్తించిన పనులను తెలియజేసిరి. అంతియేగాక సభ్యులను జేర్పించుటయందు తాము పెట్టి వ్యతిరేక ప్రచారమునకు సరికావలసివచ్చినదో తెల్పుచు, తుదకు అధికసంఖ్యాకులుగా సభ్యులను జేర్పించుటయందు కృతకృత్యులైనట్లు తెలియజేసిరి.

శ్రీ వేముల కూర్మయ్య ఎం. ఎల్. ఎ. గారును, శ్రీ కాశీనాథుని పూర్ణమల్లికార్జునుడు గారును, తదితరులును రైతుసమస్యలపై మాట్లాడిరి.

సమావేశాలు

నడివాడ తాలూకా రైతుసభ మార్చి 26 వ తేదీన పెంకెజ్రగ్రామంలో జరుగును.

తెనాలితాలూకా రైతుసంఘ సాధారణ సభ్యుల సమావేశము అమృతలూరులో మార్చి 29 వ తేదీన జరుగునని కార్యదర్శి జి. వి. రాఘవయ్యగారు వ్రాయుచున్నారు.

రామచంద్రపురం తాలూకా, తూర్పు గోదావరిజిల్లాలోర్డు ఎయిడెడ్ స్కూళ్ల ఉపాధ్యాయుల సభలు, టీచరు మేనేజరులసభలు, ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ సభా, కేంద్రశాసన సభాసభ్యులు ఉగ్రనరసింహకవిగారి అధ్యక్షతను ఏప్రిల్ 16 తేదీన తాళ్లరేవులో జరుగును.

స్వభాషా తిక్కనజయంతి యుత్సవము మార్చి 23 వ తేదీన నెల్లూరు వర్తమాన సమాజం ఆధ్వర్యమున జరుగును. శ్రీ తల్లావఝల శివశంకరశాస్త్రిగారు 'కవిబ్రహ్మనిమత' నుంచి యుపన్యసింతురు.

తాల్వార్ 'T' కస్తూరి

మార్కెటులో శ్రేష్ఠమయినది. నిజమయిన కస్తూరి. సీలుచేసినబుడ్లలో ప్యాకింగుచేయబడినది. నైజాంప్రభుత్వమువారిచే పరీక్షింపబడి శ్రేష్ఠమయినదిగా సర్టిఫై చేయబడినది. ఇతర మార్కులందు దొరకును.

K. L. TALWAR & BROS. (Regd.)
Talwar Buildings Ludhiana.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి పీస్లు పేసి పంపిన జెమీమహిమచే ఫలితములు వ్రాసి మీపీస్లకవరుసహా పంపుటకు రు1/12/- సంవత్సర ఫలితం నెలవారీ రు 2.
పండిత నేమాని సోమేశం శర్మ, కాకినాడ.

కావలెను

సిగరెట్లు యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతిపట్టణములోను యేజంట్లుకావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు, పోస్టేజికి, ప్యాకింగుకు 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. 2 (2-56)

EDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO
P. B 330. LAHORE.

'శ్రీ గణపతిస్' జ్వరహరి

చలిజ్వరము, వంతుజ్వరము (మలేరియా) పట్టునిడుపుల సర్వజ్వరములకు, రెండు, మూడు డోసులకే తగ్గుచు ఔషధరాజము. వెల: 1 బౌన్సు సీసా 1-కి రు. 1/-. వి. పి ఛార్జీలు ప్రత్యేకము. ప్రతివూరికి ఏజంట్లు కావలెను. వివరములకు చేడే వ్రాయండు.

డాక్టరు వూట్ల పాపయ్య,
శ్రీ గణపతి ఔషధాలయము,
చేబ్రోలు, గుంటూరుజిల్లా. బ్రాంచి: టీరాల.

ఇండియన్ బ్యాంక్,

లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిచ్చుకు దిగువ తెలిపిన వడ్డీరేటుకు తీసికొనబడును.

3	నెలలకు సం॥ నకు	2%
4	,, ,,	2¼%
5 & 6	,, ,,	2½%

అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 15-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎన్. గోపాలయ్యర్,
కార్యదర్శి.

మీ వెంట్రుకలను కాపాడుకొనే సాధనము

మీ వెంట్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది...చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు)

ఆపని చేస్తుంది...మరపురానిది...దాని ఆద్వితీయమైన సువాసన — కేశములకు తగినట్లు పని చేస్తుంది.

ఒట్టో డిల్ బహార్ (రిజిస్టర్డు)

అతి మనోహరమైన అత్తరు - అసాధారణపైనది. దానితో పోల్చదగినది యింకొకటి లేదు

మార్కెటింగు ఏజంట్లు:—

అంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,
బొంబాయి, 3. No. A

తృప్తి, ప్రశాంతత

వరసూన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
సేలం.
దక్షిణ ఇండియా

జ్వర నీరసము నెట్లు జయించుట

జ్వరముతో హెచ్చయిన ప్రమాదము, రక్తమునందు జ్వరము కలుగజేయు విషపదార్థములనుండి వచ్చునని, డాక్టర్లకు ప్రస్తుతము తెలియును. ఈవిషపదార్థముల నెదుర్కొనుటవలన, శరీరమందలి ప్రతి పరమును, అవయవమును నీరసించును.
శరీరమునకు పోషణ అతిక్రమముగా కావలసినప్పుడు, తజ్జన్య ఘనపదార్థములను జీర్ణముచేయలేనంత తక్కువగ జీర్ణశక్తియుండును. అతినవమూరమైన జీర్ణకోశమునకు క్రమనీకుని, పుష్టికరమైన ఆహార మట్టిస్థితియందు కావలెను. ఆకారణముచే డాక్టర్లు జ్వరములందు హార్లిక్సును శిఫారసు చేయుదురు.
హార్లిక్సును తీసికొనుటకు మొదలిడిన రోజుండి ఆరోగ్య మభివృద్ధి చెందును. బలహీనమైన నరములు, మాంసము, కండరములు తిరిగి బలమైనవిగా చేయుటకు కావలయుపదార్థము లన్నిటిని కలిగిన పరిపూర్ణమైన ఆహారమే హార్లిక్సు. హార్లిక్సు నూతనమైన శక్తిని, బలమును కలుగజేసి, దృఢమైన ఆరోగ్యమును తిరిగి యిచ్చును. నేడే హార్లిక్సు కొనుము మీ కెమిస్టునుగాని, స్టోరులో గాని అడుగుడు.

హార్లిక్స్ స్వస్థతను వేగిరపరచును

H. 4147

పునర్యౌవనం పొందేదెట్లా?

రెజువైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించువన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజునే గొప్పగుణం కనిపిస్తుంది. రెండు ఔషధాలున్నవి. ఒకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తి కాలానికి రెజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వన సౌఖ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 1(2-56)



పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం.
నిగ్రహశక్తిగలవారికి మాత్రమే ఔషధము పంపబడును.
అడ్రసు:-AKSIRI DAWA KHANA,
Kalan Mahal (A.P M.) P. B. 41, DELHI.
స్టాకిస్టులు: అప్పాఅండ్ కో., చైనాబజారు, మద్రాసు.

"స్టార్ రంగూన్ డైమండ్లు"

ఇతర డైమండ్లకంటె మేలైనవి.

ఏ. సుబ్బరాయులుచెట్టి,
షరాఫు మర్చంట్,
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
మరాపు లంపవరివద్ద దొరకును

మూత్రవ్యాధి

ఒకరోగి నిజమైన కథ

"అయ్యా, నేను డాక్టరు చూచిన రెండేండ్ల క్రితం నరకం చాలకాలం అమితి బాధపడ్డాను. దాహం, కాళ్లతీపు, అలసట, నిస్సత్తువ యిని నాలుగుమాసాలు. ఒక డాక్టరు యిచ్చిన యిన్సులైన్ మందువల్ల ప్రయోజనం లేకపోయింది. డయాబెటిస్ సరిగా మ్యాజిలాండ్ రేడియోలో విని సంతోషించి ఆ మందు తెప్పించాను.

మొదటివారం గడచిన తరువాత కొంచెం గుణం కనబడ్డది. డయాబెటిస్‌వల్ల యిపుడు మంచి ఆరోగ్యం చేకూరింది ప్రతిరోజూ చేస్తూన్న మూత్రపరీక్షలో చక్కెర జాడ కనబడటం లేదు"(సం) ఎఫ్. మిచెల్

రోజూ మాకు యిటువంటివి అనేక జాబులు వస్తున్నవి. ఒకబుడ్డి నాడిమాడండి దాని మహత్తుకు ఆశ్చర్యపోతారు. ప్రతి పెద్దమందుల దుకాణంలోను కెమిస్టుదగ్గర దొరుకుతుంది బుడ్డి వెల రు 5/-లు. లేదా దిగువ అడ్రెసుకు ఫ్రాసి వీ పి. పి. గా తెప్పించుకోండి పోస్టేజీ ఉచితము.

DIAMELIN P B No. 55 Delhi.

(కోరినవారికి పూరి వివరాలు పంపుతాము)

సోల్ ఏజంట్లు:

అప్పా అండ్ కో.,

చైనాబజారు, మద్రాసు.

సిప్రా

వెజిటబుల్ టాయిలెట్ సబ్బు

దీని మృదువైన సురుగు, సుగంధము, ఇందులో చేరిన వస్తువులయొక్క పరిశుద్ధత చర్మమును ఆకర్షించుటకు సుకుమారమైన చర్మమునకు గూడ పనిచేయుచు

BENGAL CHEMICAL

CALCUTTA : : BOMBAY.

ఏజెంట్లు: ఎస్. దేశాయ్ గౌండర్ & కో., 41, బందర్ వీధి, మద్రాసు.

సీళ్లు వేసిన గుడ్డ సంచులలో నాణ్యమైన కాఫీ గింజలు.

నాణ్యము, చెక్కు కిందూ కలిసిన మంచి కాఫీ గింజలు, 3, 7, పౌనులసైజులలో శుభ్రమైన సంచీలలో పొసి కీలుచేయబడిన, స్టేన్స్ సెలెక్టెడ్ ముడి నీలగిరి కాఫీకి వాడండి.

స్టాకిస్టులకు మామూలు సర్దుబాటులను సరఫరాచేయుటకు కలిగిన అనివార్యమైన నిరంతరలు, అంతరాయములు యింకను వున్నవి. త్వరలో అవకాశం కలుగడంతోనే, మా ఒక టన్ను రకం కాఫీగింజల 3, 7 పౌనుల సంచీలను దుకాణాలకు ధారాళంగా పంపుతాము. అంతవరకు ఓపికతో వుండి లభించని మా ఖాతాదారులను కోరుచున్నాము

ప్రశస్తమైన సెలెక్టెడ్

స్టేన్సు కాఫీ

టి. స్టేన్సు అండ్ కో., లిమిటెడ్,

మానేజింగు ఏజంట్సు,

ది యునైటెడ్ కాఫిసప్లయి కంపెనీ, లిమిటెడ్, కోయంబత్తూరు.

మద్రాసు ఏజెంట్లు: మెసర్సు విశ్వం బ్రదర్సు, 12 అండ్ 13, చైనాబజారు, మద్రాసు.

కాకినాడ ఏజంటు:—కరణం హనుమంతరావు, మర్రంటు, ఏజంటు, కాకినాడ.

విజయవాడ ఏజంటు:—ఎస్. సి పెరిమల్, మల్లవరపు, మాన్యుఫాక్చరర్సు రిప్రజెంటేటివ్సు, విజయవాడ.

మధుర ఏజంట్సు:—స్టేన్సు కాఫీ అండ్ జనరల్ ఏజన్సీ, 77, అప్పర్ వన్నియర్ వీధి, మధుర.

సేలం ఏజంట్సు:—మెసర్సు వరదరాజేశ్వర అండ్ కో., సేలం లాస్ట్ రైల్వే స్టేషనుదగ్గర, సేలం.

టిపి ఏజంట్లు:—అర్తునం అండ్ కో., కాలోసేవక్ గ్యాస్టిక్ రైస్సు, తెప్పకులం పోస్టు, తిరుచునాపల్లి.

కుంభకోణం ఏజంటు:—ఎం. అబ్దుల్కాదిర్, మర్కంటైల్ ఏజంటు, రైల్వేస్టేషన్ హనుమాన్‌కోయిల్ రోడ్, కుంభకోణం.

వార్షికోత్సవాలు

సత్తెనపల్లి శరభయ్య హైస్కూలోన్నతి పాఠశాల

గుంటూరు: పై ఉన్నతపాఠశాల ప్రథమ వార్షికోత్సవము 14 వ తేదీన ఆంధ్రవిశ్వవిద్యాలయ తాత్కాలిక ఉపాధ్యక్షులు లక్కరాజు సుబ్బారావుపంతులుగారి అధ్యక్షతను జయప్రదంగా జరిగింది ఈ ఉత్సవ సందర్భమున పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆంధ్ర విశ్వవిద్యాలయమండి ఇటీవల గ్రేడుపొందిన శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారికి సన్మానపత్రం సమర్పించిరి.

ప్రధానోపాధ్యాయులు యల్. సుబ్బయ్యశెట్టిగారు వార్షికనివేదికను చదువుచూ విద్యార్థుల సంఖ్య 200 నుండి 450 వరకూ హెచ్చినదనియు, పరీక్షలయందు విద్యార్థులు ఎక్కువగా కృతార్థులగుచుండిరనియు పాఠశాలా స్థాపకులు శరభయ్యగారి సౌదిలు పాఠశాలకు 20 ఎకరములు దానము నొసగిరనియు చెప్పిరి.

అధ్యక్షులు సుబ్బారావుగారు తల్లిలోని అన్నిపాఠశాలలకంటె ఈ పాఠశాల అభ్యుదయపు మార్గములలో నడుపబడుచున్నదని ప్రశంసించిరి. ఈ పాఠశాలలో సాంకేతిక విద్యలను కూడా బోధించుట మంచిదనీ యుద్ధానంతరం పాఠశాలా నిర్వాహకులిందుకు పూనుకోవలసిందనీ సలహా ఇచ్చారు.

వెంకటరంగయ్యగారు విద్యార్థులు, ఉపాధ్యాయులు తమకు తమ సతీమణికినీ చేసిన సన్మానమునకు కృతజ్ఞతలు తెల్పిరి.

వెంకటరంగయ్యగారి సతీమణి మాట్లాడుచు, ఈ పాఠశాలయందు 70 మంది బాలికలు చదువుచున్నారని వినుట తమకి మిక్కిలి ఆనందదాయకముగ నున్నదని.

మదనపల్లి:—దివ్యజ్ఞానోన్నత పాఠశాల 26 వ వార్షికోత్సవం 14 వ తేదీ సబ్‌కలెక్టరు కె. యస్. వెంకట్రామన్‌గారి అధ్యక్షత క్రింద జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆర్. రామచంద్రరావుగారు వార్షిక నివేదికను సమర్పిస్తూ డాక్టర్ బిసెంటు, శ్రీ గిరిరావుగార్లు యాదర్శముల గమనించి, విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ మొసంగబడుచున్నదనికి. వివిధ పోటీలందు గెల్చిన దినవారికి డాక్టర్ టి. కె. నారాయణస్వామిగారు బహుమతుల పంచిరి.

ఆదోని: శ్రీ సాయిమందిర వార్షికోత్సవం 14 వ తేదీన జరుపబడింది. రాత్రి చిరంజీవి పరోజనీ సంగీతకాలక్షేపము జరిగింది.

నందవరంలో కళాశాల యూనియన్ వార్షికోత్సవము శ్రీ ఇ. యస్. సుబ్రహ్మణ్యం గారి అధ్యక్షత క్రింద జరిగింది. ఫర్కర్ బాబా హరిజనసేవక సంఘానికి చేరిన శ్రీ జి. లక్ష్మీనారాయణరావుగారు సంఘసేవను గూర్చి ఉపన్యసించిరి. కార్యదర్శి జి. చంద్రశేఖరరెడ్డిగారు వార్షిక నివేదికను సమర్పించిరి. శ్రీ నక్కా, వెంకటరమణగారి అభివందనాలతో సభముగిసింది.



నల్లచర్మాన్ని అందపర్చుటకు శాస్త్రీయప్రక్రియ

"ప్లోరోజోన్" సహాయంతో, అందరు చూచి మెచ్చుకొనే ముద్దులొలుకు ముఖారవిందాన్ని పొందవచ్చును. ఇది మురికిని పోగొట్టటానికి శాస్త్రీయంగా తయారుచేయబడ్డది. అనేక సంవత్సరాల పరిశోధనా ఫలితం. ఇందులో ఓజోన్, అమ్మోనికిన్ ద్రవ్యాలు కలిసినవి. ఇవి చర్మములోనికి చొచ్చుకొనిపోయి అచట చర్మవర్ణములకు ఆధార భూతములైన రంధ్రములపై పనిచేయును. "ప్లోరోజోన్" చర్మమును పోషించి, మొటిమలు, మచ్చలు మొదలైన వాటిని పారద్రోలును. దాన్ని వాడటం చాల సులభం. ఏమీ హాని చేయదు. ఒక సీసా తెచ్చి వాడుకుంటే, త్వరలోనే మీ శరీర మార్పుకు మీరే ఆశ్చర్యపోతారు. పూర్తిమోతాదు ఒక సీసా రు 4/-. "ప్లోరోజోన్" యిపుడు నవనీతంగా కూడ దొరుకుతుంది. బుడ్డి రు.5/4.

FLORY LTD.,

P. Box No. 875, Bombay.

చెన్నరాజధానికి డిస్ట్రిబ్యూటర్లు:-

సౌత్ ఇండియా ఏజన్సీలు:

117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

అఖిలభారత ఆర్యవైశ్య యువజనమహాసభ

డెలిగేట్ల యెన్నికలు

కేంద్రసంఘ కార్యనిర్వాహకవర్గమువారి తీర్మానము ననుసరించి 1944-45 సంవత్సరమునకు యువజనమహాసభ డెలిగేట్లు, ఆయా జిల్లా సంఘసభ్యుల యెన్నికలు 26-3-44 తేదీలోపున యీ క్రింది నిబంధనల ప్రకారము యెన్నికలు జరుపవలయును.

1. ప్రాథమిక సంఘసభ్యుల సంఖ్యననుబట్టి 20 మంది సభ్యులకు ఒక డెలిగేటు (అనగా నాలుగువేలకాల సభ్యులనుండి) 2 ప్రాథమిక సంఘసభ్యులనుండి 20 మంది సభ్యులకు ఒక సభ్యుని వంతున జిల్లా యువజన సంఘమునకు, 3. యీ విధముగ ఎన్నుకొనబడిన డెలిగేట్లు పేర్లను, జిల్లా సంఘమునకు యెన్నుకొనిన సభ్యుల నామములను యీ కేంద్రసంఘ ఆఫీసుకు, జిల్లా యువజన సంఘ కార్యదర్శిగారికి 31-3-44 తేదీలోపుగ తెలుపవలయును. 4. యెన్నికలలో తగాదాలు యేర్పడినచో యువజన మహాసభ కేంద్రసంఘ కార్యనిర్వాహక వర్గమువారిచే నియమింపబడిన "యెన్నికలతగాదా విచారణ సంఘము" నకు విచారణ నిమిత్తం యీ కేంద్రసంఘ కార్యదర్శిగారికి గుంటూరునకు పంపుకొనగలరు. 5. కాపీలు యీ దిగువవారికి పంపడమయినది:- జిల్లాయెన్నికోద్యోగులు, ప్రాథమిక యువజనసంఘములు, మైసూరుస్టేటు యువజన మహాసభ కేంద్రసంఘ కార్యదర్శి, సైజాంస్టేటుయువజన మహాసభ కేంద్ర సంఘ కార్యదర్శిగార్లకు, 6 యెన్నికోద్యోగుల నియమించని జిల్లాలలో ఆ యా ప్రాథమిక సంఘాల వారే డెలిగేట్లను యెన్నుకొని కేంద్రసంఘ కార్యదర్శిగారికి గుంటూరునకు తెలియపరచవలెను. ప్రాథమిక సంఘాలు కేంద్రసంఘమునకు, జిల్లాసంఘమునకు చెల్లించవలసిన కోటాలను యెన్నికలలోపుగనే పంపవలెను. అని కార్యదర్శులు వ్రాయుచున్నారు.

ఆంధ్ర మహాసభ - పుష్కరం

ఆంధ్ర మహాసభ యాజమాన్యం క్రింద రాజమహేంద్రవరంలో పుష్కరం కమిటీ ఏర్పడవలసిన సమయంలో ఇద్దరవరలో రాజమహేంద్రంలోను, పత్రికలలోను జరిగిన చర్చ అందరకు తెలిసిందే. ఆంధ్ర మహాసభ కార్యదర్శులు శ్రీ హరి సర్వోత్తమరావుగారు, శ్రీ పున్నయ్య శాస్త్రిగారు యిక్కడకు వచ్చినప్పుడు ఆ రోజు ఎన్నికల నిమిత్తంగలో "ఆంధ్ర మహాసభ స్థాయిసంఘ సభ యిక్కడే ఏర్పాటుచేసి, కమిటీని ఏర్పాటుచేసి ఉండక పోయినారా? ఏ విధమయిన భేదాభిప్రాయాలు ఉండకపోయి, ఉత్సాహంతో పని జరగడానికి అవకాశముండును" అని ప్రశ్నించారు. ఆ రోజున యిక్కడ అంతా ఏకోన్ముఖానికి వచ్చి, మిడిసిని ఎన్నుకొని మహాసభ కార్యదర్శులు యిక్కడనుండి వెళ్లిపోయిన తరువాత, ఆంధ్ర మహాసభ ఆ కమిటీ విషయంలో ఎంతవరకు కలుగజేసుకొన్నదో, కమిటీ యింతవరకు ఏ కార్యక్రమం నిర్ణయించి కార్యకలాపం జరిపించిందో తెలియదు. పెద్దిగా, ముస్సురు కమిటీ సభ్యులను ప్రశ్నించగా తమకేమీ తెలియదన్నారు. మూడు నెలల లోపుగా పుష్కరం రాబోతోంది. అప్పటికే ఆంధ్రమహాసభ తమ కార్యస్థానాన్ని యిక్కడ ఏర్పరచి పని మొదలుపెట్టవలసింది. ఈ రోజున వచ్చిన ఆహ్వానములనుబట్టి మాన్యే ఆంధ్రమహాసభ స్థాయిసంఘసభ ఈనెల 25 వ తేదీన గుంటూరులో జరుగబోవుచున్నట్లు తెలుస్తోంది. ఎజండానుబట్టి మాన్యే ఆ స్థాయిసంఘసభ గుంటూరులోనే అప్పుడు జరగవలసిన ఆవశ్యకత కనిపించదు. సభ యిక్కడే కనుక జరిగినట్లయితే పుష్కరం కమిటీ విషయంలో తమబాధ్యతను నిర్వర్తించినవారవుతారు. ఇదివరలో ఆ ప్రశ్న వచ్చింది కాబట్టి కార్యదర్శులు బాధ్యతతో ఆలోచించి ఉండవలసింది. ఇప్పటికైనా మించిపోలేదు కాబట్టి ఆసభ యిక్కడ జరపించమని ప్రార్థన. స్థాయిసంఘసభ రాజమహేంద్రవరములో జరిగే ఏర్పాటు కార్యనిర్వాహకవర్గమువారు వెంటనే చేస్తారని ఆశిస్తున్నాను.

పైడిమర్రి సత్యనారాయణమూర్తి,

స్థాయిసంఘసభ్యుడు,

పుష్కరం సాధారణసంఘసభ్యుడు.

తెలుగు కీర్తనల పోటీ

ఏప్రియల్ 9 వ తేదీన గుంటూరు టౌను హాలులో గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ త్యాగరాయారాధన మహోత్సవములు రచించిన తెలుగు కీర్తనల పోటీ పరీక్ష జరుగును. పోటీలలో సాంప్రదాయమును విడవకుండ, అర్థరాహిత్యము గాక, భావయుక్తముగ పాడనేర్పగల గాత్ర పాటకులందరూ పాల్గొనవచ్చునని, పరీక్షకాలము 30 నిమిషములనీ, గెలుపొందిన మొదటి ముగ్గురికి బహుమతు లొసగబడునని కార్యదర్శి పి. ఆదినారాయణ గుప్తగారు వ్రాయుచున్నారు.

బల్లారి: జూనియర్ సర్టిఫికేటు స్కూలు వార్షికోత్సవములు కలెక్టరు శ్రీజరుగారి అధ్యక్షతను గత శనివారం జరుపబడెను. బహుమతుల బడసినవారికి శ్రీజరుసతిగారు బహుమతుల నొసంగిరి.

పెళ్లిలో చావులు

వార్ధా, మార్చి 16:

వార్ధా చుట్టుపట్ల పెద్ద సుడులు, గాలివానపట్టింది. చాలా ఇండ్లు నాశనమైనయి. చెట్లు వేళ్లతోగూడా పెల్లగిలి పడిపోయినయి. విద్యుత్ సరఫరా ఆగిపోయింది. రహదారులకు అటంకం కలిగింది. ఈ సుడిగాలి పండుగలో ఖరంగానా గ్రామందగ్గర ఒక పెళ్లివారు వూరేగింపు బయలుదేరారు. పెళ్లివారు నడుస్తూండగా పెద్దసిడుసులు పడినయి. ఇద్దరు మరణించారు. ముగ్గురుగాయపడ్డారు. పిల్లి పెళ్లి వాళ్ళ చావుకు వచ్చింది.

గంగజాతర

ప్రజల్లో అలజడి

మదనపల్లి, మార్చి 18:

మదనపల్లిలో 10 సంవత్సరాలనాడే నిలిచిపోయిన గంగజాతర, దానితో పాటు జరిగే జంతుబలిని ప్రభుత్వంవారు నిలిపివేసియుండిరి. ఇప్పుడు యేకారణంచేతనో మరల ఉత్తర్వు ఇచ్చినారని, జాతర చేస్తామని దండోరా మూలకంగ ప్రకటన చేశారు ఇందుచేత ప్రజల్లో అలజడి ఆందోళన బయలుదేరింది. అనేకమంది ప్రజలు చేత్రాళ్లు చేయించి అధికారులను అపుడు చేయమని కోరుతూ మహజర్లు పంపించారు ఈ కలుపుకాలంలో సమావేశమైన వేసవి వేలమందికి తిండిపదార్థాలకు ఇబ్బంది కలగడము, ఇప్పుడే అభావమని చెప్పకునే పసువులకు కొరత ఏర్పడతాయి. కాబట్టి అధికారులు మన్నిస్తారని ప్రజలు కోరుతున్నారు. (స్వ. వి.)

తలతంపర రైతుల మొర

సీతారాంపురం, మార్చి 16:

బొబ్బిలి యెస్టేటులో సీతారాంపురం తలతంపర గ్రామములకు పుట్టుడినివున్న రామలింగం చెరువు తా॥ నీరు తలతంపర గ్రామములకు క్రమంగా నీటిపారుదల జరుగనందున సదరు సుమారు యే 200 లు విరివిగల గ్రామములకు తరచు పంటనష్టం సంభవించుచున్నది. ఇందువిషయమై యెస్టేటు రెవిన్యూ వుద్యోగులకు తలతంపర రైతులు యెన్నిసార్యాయములు చెప్పగన్నప్పటికీ వారి నిటిహక్కుల రక్షణ జరుగలేదు తుదకు క్రిందటి నెల 15 తేదీని సదరు గ్రామం రైతులు శ్రీ పోలాకి కన్నంనాయుడుగారి ఆధిపత్యమున శ్రీ బొబ్బిలిరాజావారి కర్దకు గాయబారం వెడలి నీటిపారుదల విషయంలో తాము పడుచున్న యిక్కట్టులగూర్చి రక మెమొరాండం దాఖలుచేసిరి. రామలింగం చెరువు తా॥ నీరు క్రమంగా పారుదల జరుగనిపక్షంలో సదరు యిస్తువా భూములకు పల్లపురేటున శిస్తులు తాము కట్టజాలమనియూ, మెట్టరేటువనే శిస్తులు చెల్లించదెదమని యూ కూడ తెలియజేసిరి. శ్రీ రాజావారి వుత్తరవుల ఫలితంగా యీనెల 14 తే బొబ్బిలి ఎస్టేటు రెవిన్యూ వుద్యోగులు రాజా తాణేదార్ శ్రీ రావు నిన్నారావుగారు, కవిటి తాణేదార్ శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం గారు, ఫీల్డ్ ఆఫీసర్ సీరు శ్రీ వాడపల్లి వెంకట్రావుగారు, రామలింగం చెరువు, సదరు యిస్తువా పల్లం గ్రామములను తనిఖీచేసి తలతంపర గ్రామం రైతులుకోరినటుల సదరు గ్రామం భూములకు రామలింగం చెరువు పల్లం మదు నుండి కక ప్రత్యేక కాలువ ఆవశ్యకమనియు (8 వంతుల నీరులో 2 వంతులు) నీటి పంపకం జరుగుటకూడ న్యాయమేననియు అభిప్రాయపడుచూ యిందువిషయమై శ్రీ రాజావారికి వ్రాసి తమకు చేతనైనంతవరకూ తలతంపర రైతుల నీటిపారుదల హక్కుల రక్షణ కలుగజేసెదమనియు చెప్పినటుల తెలియుచున్నది.

కీ॥ శే॥ కస్తూరిబా

అఖిలభారత చరఖాసంఘంవారి ఆదేశానుసారం బందరులోని ఆంధ్రశాఖవారు 14 వ తేదీ కస్తూరిబాయి స్మారకదినముగ పాటించి, దుకాణములు మూసి ఖాదీ విద్యాలయములో సూత్రయజ్ఞమును జరిపిరి. ఆంధ్రశాఖాకార్యదర్శి చేమూరి నారాయణమూర్తిగారు కస్తూరిబాయినినుంచి ప్రసంగించిరి.

ఇదే విధముగ నెల్లూరులోని చరఖాసంఘంవారునూ సూత్రయజ్ఞమును దర్శి గురుస్వామిశెట్టిగారి భవనమున జరిపిరి.

రాజకీయఖైదీల విడుదల

నెల్లూరు: తిప్పారెడ్డి రామిరెడ్డి, తిప్పారెడ్డి ఎల్లమందారెడ్డి, నిత్యానందం, మన్నేపల్లి హనుమంతరావు, వేమూరు లక్ష్మయ్యగారలు 'ఆగస్టు అల్లరుల' సందర్భమున అరెస్టుఅయి డిటెన్యూలుగా యుంచినవారు ప్రభుత్వంవారిచే బేషరతుగా విడుదల కాబడి 14 వ తేదీన ఇక్కడకు వచ్చిరి.

రేనాలి రైల్వే కేసు

ఈ కేసు సందర్భంలో పేరుల కృష్ణయ్య (పంగంజాగర్లమూడి) గారిని ఇండియా రక్షణచట్టం 129 వ రూలుక్రింద విచారించి రేనాలి అడిషనల్ మాజిస్ట్రేటువారు 2 సంవత్సరముల కారాగారవాసశిక్షను విధించిరి.

రేనాలి: నాజరుపేటలో శ్రీ నోగిసేనిరంగనాయకులుగారి యజ్ఞశాలను 15 వ తేదీన బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవం జరుపబడింది.

మదరాసు రేడియో

22-3-1944 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; డి. సూర్యనారాయణ (నాగస్వరం) మ॥ 1-0 ప్రయాగ నరసింహశాస్త్రి. 1-40; 3-0 రికార్డులు. 2-10 పి. రామచంద్రన్. 2-30 సుబ్బాయి స్వామినాదన్ (వీణ) సా॥ 5-30 డి. సూర్యనారాయణ (నాగస్వరం) 7-10 వే. వి. కృష్ణన్. 7-45 సింహావలోకనము - ఏకాంకిక (తెలుగుప్రసంగం) 8-45 యస్. అనసూయాదేవి. రా॥ 10-0 జి. యస్. దండపాణి (వీణ)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-40 పరకాల శాస్త్రి (తెలుగునాటిక) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

23-3-1944 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30 మ॥ 1-0 యస్ల లక్ష్మీనరసింహశాస్త్రి (పిడేలు) 1-40; 3-0 రికార్డులు. 2-10; సా॥ 5-30 ఆర్. బృహదాంబాళ్. 2-30; సా॥5-30 యస్. నరసింహులు. 8-0 రాగం, తానంపల్లవి. 8-30 జంట్రసమ్మేళనం. 8-45; రా॥ 10-0 శెల్వపిళ్ల అయ్యంగార్లు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 7-0 నేటి విశేషము - (తెలుగు ప్రసంగం) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 21:—

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్కు కోస్తా గిడంగులు) క్రొత్తరకం మెషినవస్సు డిలీనియెల్ వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగంటి) 1 కి చెక్కు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ పేర్సులాక్కుతో సహా 178-0-0 కొబ్బరికాయలు (పిలోన రకం)1100 కి 130-0-0. 150-0-0; రెండో రకం కొరడాచేర్చి 95-0-0. 105-0-0; ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంటి 1 వ రకం 210-0-0

పత్తికొండ: కాన్పూరు 48-3-3. 49-8-3. బంగారు, వెండి: నవరసు 1-కి (డోకు ధర) రు.49-1-0; నవరసు 1 కి (ఎల్లరదర) 49-2-0; పెట్లా బంగారు తులం 71-4-9; గోల్డు మోహరు 1 కి 70-14-0; పీచువెండి తులము 100 కి (రెడి) 129-8-0; తులంవెండి 1 కి 1-5 0

లోహపు మార్కెటు: ఇనుము కిమ్మిచీలలు 1" రు 1-4-0; 2" నుండి 3" పౌను 1 కి 1-0-0; 3" నుండి 6" పౌను 1-0-0; ఇనుము కొయ్య మరచీలలు పిరింగు 1 కి 2-12-0; 4-8-0 రేలపంపులు నెం.2 34-0-0 ఇంగ్లీషు. చేతిపంపులు ఇండియను రకము 26-0-0; గొట్టనూతుల పంపులు 1¼" 1½" 12-0-0, కూలీయిల ఇత్తడిమూతలు ½" 2-0-0. కూలీయిల ఇత్తడిమూతలు ¾" 2-12-0 యం.యస్. దక్కు దదరపు పట్టెలు (హంగ్రెడ్ వెయిటు) 25-0-0. 48-0-0; ఉక్కు యిదను కడ్డీలు 60-0-0. ఎం. ఎస్. రౌండు రేకులు ¾" 25-0-0. ¾" 20 నుండి 25 ½" 20నుండి 25; ఉక్కురేకులు 4"×2"×2" 13 రేపురకట్ట 50-0-0; మలాము తీగెలు 16 నుండి 18 వరకు 200-0-0. మలాము తీగెలు 20 నుండి 22 వరకు 300-0-0. 350-0-0; యం. యస్. అడ్డగడియములు మరలు 1 పౌ ¾" 1-4-0. ½" పైగ 1-0-0; ఇత్తడి గుండ్రని కడ్డీలు ¼" నుండి ¾" 2-13-0 యల్.బి. ½" పైగ 2-14-0.

న్యూయార్కు ప్రత్తి మార్కెటు

న్యూయార్కు, మార్చి 20:—

న్యూయార్కు ప్రత్తి: మే 20.77/20.78; జూలై 20.16/20.16; అక్టోబరు 19.63/19.63; డిసెంబరు 19.41/19 41 జనవరి 19.34/19.34 మార్చి 19 23/19.24 మిడ్లింగ్ హోజరు 21.72 మేనెల (గరిష్టధర) 20-78 (కనిష్టధర) 20-70

మేనెల బాయిదా ధరలు

రోజు ప్రారంభం వెల	20 74
రోజు ముగింపు వెల	20.77

తప్పగజంబద్దలు వాడినందుకు రు 100/- జరిమానా

చీరాల, మార్చి 17:

తప్పగజంబద్దలువాడినని చీరాల పోలీసువారు ఈవూరి ఏడుగురు గుడ్డలవర్తకులమీద ఈవూరి సబ్ మేజస్ట్రీటుకోర్టులో కేసులు దాఖలుచేసిరి. కేసు విచారించి 4 గురు ముద్దాయిలను విడుదలచేసిరి. యిద్దరిని దోషులుగా నిర్ణయించి చెరి ఒక రు 100/-లు జరిమానా విధించిరి. ఇంకొకరి కేసు వాయిదా వేయబడెను.



కర్ణాటక సంగీత మాధుర్యమును దక్షిణమున సింహళమునందును, ఉత్తరమున బొంబాయిలోను తన మధుర కంఠ స్వరమునందు రసము లొలికేటట్టు పలికించి, అఖిలభారత ప్రఖ్యాతి బడయుచున్న కోకిలగాన శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మియొక్క సంగీత సుధానిధియే మా "హెచ్. ఎం. వి."

.....రికార్డు సంపుటము.....

"హెచ్. ఎం. వి." గ్రామఫోన్ వ్యాపారులందరియొద్ద దొరుకును

N. 18680 — ఎన్నగాను రామభజన / పంతువరాళి

N. 18685 — సరగున పాలింప / కేదారగౌళ

N. 18213 — కట్టెదుట్టగిదుం / సింహేంద్ర మధ్యమము

N. 18208 — మాదయై / వసంత

N. 18205 — కందమందో / వాసుత్రిణా మీదు

శ్రేష్ఠమైన సంగీతము



గ్యారంటీ చికిత్స

రెడ్డి అండ్ కో.,

గోపాలపురం, తూ॥ గోదావరి.

నవయౌవనము

ధాతుపుష్టికి, కామశక్తికి రమణవిలాసినియుక్తమైనదనుటకు నిర్వీర్యమును వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితానందం కల్గించును. డబ్బా రు. 1. మదనమంజరీఫార్మసీ, 184, చైనాబజారు, మద్రాసు. ఏలూరు:—రాజస్ మెడికల్ స్టోర్సు. రాజమండ్రి: ఈశ్వరరావు అండ్ కో., హెయిర్‌రోడ్డు. పాలకొల్లు:—బాంబే ఫేమస్ కంపెనీ. భీమవరము:—మానేపల్లి నాగేశ్వరరావు అండ్ కో. బల్లారి:—ఇ. యస్. కృష్ణయ్య, కంట్రిలిలారు. తిరువరి:—త్రిలింగ మెడికల్ స్టోర్సు, గంధికోట. ఉరవకొండ:—గట్లు నారాయణప్ప అండ్ సన్సు.

గర్భనిరోధిని

"సోర్లిన్" వార్తాపత్రిక గర్భనిరోధమునకు ప్రశస్తమైనది రు 2/8. కార్యవాదికి రు 6/4. పోస్టేజి అదనము అ. 12. గుణములేదని రుజువుపరిస్తే రు 500 బహుమతి. ముద్రాపత్రమునకు "రెగ్యులేటర్" (గర్భనిరోధకము రిజిస్టర్డు) వెల రు 5/2. పోస్టేజి ప్రత్యేకము. ఉత్తరములు యింగ్లీషులో వ్రాయవలెను.

GANGA PROSAD LABORATORY,

Estd. 1872, Dept. No. 90, DACCA (Bengal)

స్త్రీల హిస్టీరియా వ్యాధిని

తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుచక్రభంగ, వ్యాధులను రప్పుక పోగొట్టి, నిజయౌవనంధూరము నుంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

కాస్టోర్ ఉపయోగించి అన్ని దగ్గులను నివారించుకోవుడు

40 హార్లిపెప్పే 1-2-0

సాంపిల్ ప్యాకెట్ 0-1-0

నిర్భయముగా వాడవచ్చును

సైకిళ్లు, ట్రాన్సింగు వస్తువులు, వలేకెమికో బెజవాడ. మద్రాస్, అరుణాచలవారిచేత ప్రత్యేకత.

పప్పు మిఠాయిలు (NUT TOFFEES)

బొంబాయిలో వేసవివేసంలో మా పప్పు మిఠాయిలు కొని ఆనందిస్తారు. ఇవి పూర్తి పండ్ల పప్పులతో రసాయనచేయబడ్డవి.

ఈ టాఫీలు రుచిగా వుండవి. వలలిపెట్ట బుద్ధిపుట్టదు. వీటివల్ల మీవ్యాపారానికి క్రొత్త కాతాదారులు వస్తారు.

ఇవి ప్రచారంలోకి వచ్చినతరువాత అమ్మకం నానాటికి హెచ్చిపోయింది. వీటిని స్టాకులో వుంచుకున్నారంటే, యీ క్రొత్తపదార్థంవల్ల మీ వ్యాపారం లక్షల వ్యక్తిపోయుతుంది.

జీడిపప్పు మిఠాయిలు బాదంపప్పు మిఠాయిలు చిన్న అల్లంతు మిఠాయిలు అల్లోటు మిఠాయిలు

సోల్ ఏజంట్లు:—SIQUEIRA & SON, 121, Fort Street, Bombay.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.



సరాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

313, ఎస్ప్లనేడ్, మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Pras